# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 96, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శనివారం -21 - జూన్ - 2025


## ఇరాన్ ఎప్పటికీ లొంగిపోదు



ఇరాన్ ఇజ్రాయెల్ వివాదం వేళ ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఇరాన్ ఇజ్రాయెల్ వివాదం వేళ ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఎప్పటికీ లొంగిపోదని, ఎవరి ఒత్తిడికీ తలొగ్గదని స్పష్టం చేశారు. మిగతా 2లో

## ఇరాన్‌పై దాడి.. నేనేం చేస్తానో ఎవరికీ తెలియదు

ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న ఘర్షణల్లో అమెరికా జోక్యం చేసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా అలీ ఖమేనీ హెచ్చరించిన సంగతి తెలిసిందే.



ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న ఘర్షణల్లో అమెరికా జోక్యం చేసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఇరాన్ సుప్రీం లీడర్ మిగతా 2లో

## ఉగ్ర పోరులో ఎన్ఎస్జీ సేవలు అభినందనీయం

వచ్చే మార్చి నాటికి నక్సల్స్-రహిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు వంద శాతం పూర్తి నిబద్ధతతో కేంద్రంలో మోడీ ప్రభుత్వం ముందుకు సాగుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 2010తో పోలిస్తే వామపక్ష తీవ్రవాద హింస 83 శాతం తగ్గిందని మోడీ ప్రభుత్వ రణ నీతి , సుస్థిర పాలన విధానాల ఫలితంగానే ఈ మార్పు వచ్చిందన్నారు. ఇది కేవలం ఒక సంకల్పమే కాదని, ఒక ఉద్యమంగా కొనసాగుతోందన్నారు.



వచ్చే మార్చి నాటికి నక్సల్స్-రహిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు వంద శాతం పూర్తి నిబద్ధతతో కేంద్రంలో మోడీ ప్రభుత్వం ముందుకు సాగుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 2010తో పోలిస్తే వామపక్ష తీవ్రవాద హింస 83 శాతం తగ్గిందని మోడీ ప్రభుత్వ రణ నీతి , సుస్థిర పాలన విధానాల మిగతా 2లో

గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్

హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

నైపుణ్యాభివృద్ధికి రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్న సీఎం

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడి

ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు

జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.

డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు."గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం.

. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోంది.

## గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం

పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం

తెలంగాణకు ద్రోహం చేస్తోంది కిషన్ రెడ్డే

హైదరాబాద్‌లో గూగుల్ సంస్థకు మా 'వాళ్లే' పోటీ!

డిజిటల్ భద్రతే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశం

నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం

ప్రపంచంలో ఇది నాలుగో సెంటర్ కావడం విశేషం. ఏషియా పసిఫిక్ రీజియన్‌లో సురక్షిత డిజిటల్ సేవలు అందించడమే లక్ష్యంగా దీన్ని ప్రారంభించారు. దీంతో ఐటీ రంగంలో వేల సంఖ్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.



హైదరాబాద్: ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా మిగతా 2లో

## 'రేవంత్‌కు చంద్రబాబుకు ఉన్న లాలూచీ ఏంటో'?



- రేవంత్‌రెడ్డి పేపర్ టైగర్: కవిత
- 'కేంద్ర బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని కోరుతూ తెలంగాణ జాగృతి తరుఫున జులై 16,17,18న రైల్వే రోకోలు నిర్వహిస్తాం.
- రైల్వే వ్యవస్థను స్తంభింపజేస్తాం. బనక చర్ల ప్రాజెక్ట్ అపాలంటే ఢిల్లోలో ఉద్యమాలు చేయాలి.
- రేవంత్‌కు చంద్రబాబుకు ఉన్న లాలూచీ ఏంటో? రేవంత్ నల్లమల టైగర్ కాదు..పేపర్ టైగర్ రేవంత్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేశారు.

రేవంత్‌కు చంద్రబాబుకు ఉన్న లాలూచీ ఏంటో? రేవంత్ నల్లమల టైగర్ కాదు.. మిగతా 2లో


## వారికి విగ్రహాలు కట్టడం ఏంటి?'

బల ప్రదర్శనలు చేసి ప్రాణాలు తీసే హక్కు ఎవరిచ్చారు.

బెట్టింగ్ లకు పాల్పడిన వారికి విగ్రహాలు కట్టడమేమిటని మండిపాటు

మాజీ సీఎం జగన్ పల్నాడు పర్యటన పై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు.

బెట్టింగ్‌లో ఆత్మహత్య చేసుకున్న వాళ్లను మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శించడం ఏంటని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ప్రశ్నించారు.



మాజీ సీఎం జగన్ పల్నాడు పర్యటన పై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. బెట్టింగ్‌లో ఆత్మహత్య చేసుకున్న వాళ్లను మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శించడం ఏంటని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ప్రశ్నించారు.బెట్టింగ్ యాప్‌కు బానిసలైన వారికి విగ్రహాలు కట్టడం ఏంటి? సమాజం ఎటు పోతుందని వైఎస్ షర్మిల నిలదీశారు. మిగతా 2లో

## ఆ ఇద్దరి మృతికి ఆయనదే బాధ్యత

కమ్మవారిపై ద్వేషంతో అమరరాజాను తరిమేశారు

పల్నాడులో జగన్ పర్యటనపై కన్నా లక్ష్మీనారాయణ తీవ్ర విమర్శలు


ఓదార్పు యాత్రలా కాకుండా యుద్ధానికి వెళ్లినట్లుందని వ్యాఖ్య

నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యకు జగనే నూటికి నూరు శాతం కారణమని ఆరోపణ



2లో

## జగన్ దిగజారుడు రాజకీయాలకు ఇదే నిదర్శనం



- మాజీ సీఎం జగన్ సత్తెనపల్లి, పల్నాడు ప్రాంతాల్లో పర్యటించారు.
- ఈ సందర్భంగా ఆయన తన నేతలు కార్యకర్తలతో వ్యవహరించిన తీరును రాష్ట్ర ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మిగతా 2లో

## ప్రశ్నిస్తానన్న పవన్.. ఏమైపోయావ్?



- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలు మోసపోయారని.. రాష్ట్రంలో ఎక్కడ అన్యాయం జరిగిన ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ ఏమైపోయారంటూ మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ నిలదీశారు. మిగతా 2లో

## మోడీతో భేటీ నా జీవితంలో కీలక మలుపు

మా ప్రభుత్వంలో ఎవరిపైనా కక్షసాధింపులు ఉండవు

ఏపీ మాజీ సీఎం జగన్ పల్నాడు పర్యటనలో భాగంగా వైసీపీ శ్రేణులు అత్యుత్సాహం ప్రదర్శించారు.

ఈ క్రమంలో రెచ్చగొట్టే ప్లకార్డులు ప్రదర్శించారు.

దీంతో పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ క్రమంలో పలువురిపై కేసు నమోదు చేశారు.

ఈ నేపథ్యంలో మాజీ సీఎం జగన్ పోలీసులు కేసు నమోదు చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అలా మాట్లాడటం కరెక్ట్ కాదు'



పుష్ప సినిమాలో డైలాగులు పెట్టడం తప్పా అని ప్రశ్నించారు.

మనం ప్రజాస్వామ్యం లో ఉన్నామా? అంటూ మాజీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు.

ఏపీ మాజీ సీఎం జగన్ పల్నాడు పర్యటనలో భాగంగా వైసీపీ శ్రేణులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఈ క్రమంలో రెచ్చగొట్టే ప్లకార్డులు ప్రదర్శించారు. మిగతా 2లో

## ప్రజాస్వామ్యాన్ని రప్పా రప్పా నరుకుతారా?



- ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ సత్తెనపల్లి నియోజకవర్గంలో పర్యటించిన విషయం తెలిసిందే.
- ఈ క్రమంలో జగన్ పర్యటన నేపథ్యంలో వైసీపీ శ్రేణులు అత్యుత్సాహం ప్రదర్శించారు.
- 2029 తామే అధికారంలోకి వస్తామని, అప్పుడు ఒక్కొక్కడిని యాట తలలు నరికినట్లు నరుకుతామంటూ రెచ్చగొట్టే ప్లకార్డులు ప్రదర్శించారు. మిగతా 2లో

# గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం

ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను(జీఎస్ఈసీ) ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు."గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోంది. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలి. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం. ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు. నగరంలో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఏషియా పసిఫిక్ ప్రాంతంలో రెండో కేంద్రంగా దీన్ని నెలకొల్పారు.ప్రపంచంలో ఇది నాలుగో సెంటర్ కావడం విశేషం. ఏషియా పసిఫిక్ రీజియన్‌లో సురక్షిత డిజిటల్ సేవలు అందించడమే లక్ష్యంగా దీన్ని ప్రారంభించారు. దీంతో ఐటీ రంగంలో వేల సంఖ్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.హైటెక్ సిటీలో గూగుల్ సెక్యూరిటీ ఇంజినీరింగ్ సెంటర్ 2 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, దానికి సమీపంలోనే ఇందిరా మహిళా శక్తి సెంటర్ మూడున్నర ఎకరాల్లో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ మహిళలు గూగుల్‌కు గట్టి పోటీ అని ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో గూగుల్ సంస్థ ఏర్పాటు చేసిన సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను (జీఎస్ఈసీ) ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచం వేగంగా డిజిటల్ యుగం వైపు పయనిస్తోందని, ఈ నేపథ్యంలో డిజిటల్ సమాచార భద్రత ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రజల డిజిటల్ సమాచారం సురక్షితంగా ఉన్నప్పుడే వారు క్షేమంగా ఉన్నట్లు భావించాలని ఆయన అభిప్రాయపడ్డారు.హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. డిజిటల్ భద్రతను పెంపొందించడమే ఈ కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు."గూగుల్ ఒక ఇన్నోవేటివ్ కంపెనీ, మా ప్రభుత్వం కూడా ఇన్నోవేటివ్‌గానే పని చేస్తుంది. రాష్ట్రంలో యువత నైపుణ్యాలను పెంచేందుకు ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం" అని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు ఉత్తమ గమ్యస్థానంగా మారుతోందని, అందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలే కారణమని వివరించారు.రాష్ట్ర ఆర్థిక ప్రగతి లక్ష్యాలను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. "2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు.'తెలంగాణ రైజింగ్' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టామని వెల్లడించారు. "ఇక్కడి మహిళలు కేవలం లబ్ధిదారులుగా మిగిలిపోకుండా, ధనిక పెట్టుబడిదారులకు దీటైన పోటీదారులుగా ఎదుగుతున్నారు. ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలు, వినూత్న విధానాలు తీసుకొస్తున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. దేశంలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు.బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణకు తెలంగాణ, హైదరాబాద్ ను ఎంచుకోవాలని, ప్రభుత్వం వైపు నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్న సీఎం ప్రకటించారు. వారి భరోసా ఇచ్చారు. సీఎం రేవంత్?రెడ్డి వినతిపై బ్రహ్మోస్ ఏరోస్పేస్ బృందం సానుకూలంగా స్పందించింది. ఇప్పటికే హైదరాబాద్ లో డిఫెన్స్ కు సంబంధించి వివిధ సంస్థలు ఉన్నాయని రేవంత్?రెడ్డి వారికి వివరించారు.జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా హైదరాబాద్ లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరించాలని సీఎం రేవంత్?రెడ్డిప్రతినిధి బృందాన్ని కోరారు. హైదరాబాద్, బెంగుళూరు డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు అనుకూలమైనవని సీఎం వివరించారు. ఈ భేటిలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. సీఎంను కలిసిన వారిలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఎండీ, సీఈవో డా. జైతీర్థ్ ఆర్. జోషి, బ్రహ్మోస్ హైదరాబాద్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సూరంపూడి సాంబశివ ప్రసాద్, డీఆర్?డీఎల్? డైరెక్టర్ జీ.ఏ. శ్రీనివాస మూర్తి, తదితరులు ఉన్నారు. కేంద్ర మంత్రి కిషన్? రెడ్డి పై ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్? రెడ్డిని నమ్మే పరిస్థితి లేదని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు.కిషన్? రెడ్డి ఇంటిగ్రిటినే బిగ్? క్వశ్చన్? అని ఆయన అన్నారు. అఖిల పక్ష సమావేశానికి రాకుండా ఢిల్లీలో పని ఉందని , అక్కడ కేంద్ర మంత్రి సీఆర్? పాటిల్? ను రహస్యంగా కలిశారని విమర్శించారు. సీఆర్? పాటిల్?ను రహస్యంగా కలవాల్సిన పనేముందని ఆయన ప్రశ్నించారు. తాము సీఆర్? పాటిల్?ను కలుస్తున్నామని, తమతో రావాలని సీఎం కోరారు. తమతో పాటు వస్తే ఆయన కిరీటం పోతదా అంటూ ప్రశ్నించారు. బీఆర్?ఎస్? ను బతికించడానికి నీళ్ల సెంటిమెంట్? అనే ఆయుధాన్ని ఇవ్వాలని కిషన్? రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.కిషన్?రెడ్డి అన్ని రకాలుగా తెలంగాణకు ద్రోహం చేస్తున్నాడని సీఎం ఆరోపించారు. సమావేశానికి వచ్చిన బీజేపీ ఎంపీలు డీకే అరుణ, రఘునందన్?రావులు ప్రభుత్వ వాదనలకు మద్దతు తెలిపారన్నారు. ప్రభుత్వ వాదనతో ఏకీభవించారని, భవిష్యత్? కార్యాచరణలో సహకరిస్తామని ప్రకటించారని సీఎం తెలిపారు.

# అలా మాట్లాడటం కరెక్ట్ కాదు'

దీంతో పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పలువురిపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో మాజీ సీఎం జగన్ పోలీసులు కేసు నమోదు చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్ప సినిమాలో డైలాగులు పెట్టడం తప్పా అని ప్రశ్నించారు. మనం ప్రజాస్వామ్యం లో ఉన్నామా? అంటూ మాజీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు.ఈ తరుణంలో వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. కార్యకర్తలను రెచ్చగొట్టేలా జగన్ మాట్లాడటం మంచిది కాదని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. రెచ్చగొట్టే ప్లకార్డులను ప్రోత్సహించడమే కాకుండా, అది సినిమా డైలాగ్ అని చెప్పడం దారుణమన్నారు. వైఎస్ జగన్ నక్సలిజం పెరుగుతోందన్న ఆరోపణలను ఖండించారు. ప్రజలు తమకు ఐదేళ్ల పాలన కోసం అవకాశం ఇచ్చారని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చి చూపిస్తామని నారా లోకేష్ తెలిపారు. లిక్కర్ స్కామ్ లో డబ్బు అందుకోలేదని భాస్కర్ రెడ్డి దైవసాక్షిగా ప్రమాణం చేయాలని మంత్రి లోకేష్ డిమాండ్ చేశారు.ప్రధాని మోడీ తో భేటీ తన జీవితంలో కీలక మలుపు అని, మాటల్లో వర్ణించలేనని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు.ఢిల్లీ లో పర్యటిస్తున్న ఆయన పలువురు కేంద్రమంత్రులను కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన ప్రతిపాదనలు, విజ్ఞప్తులను వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మీడియాతో ఆయన చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీతో జరిగిన ఆయన భేటీలను గుర్తు చేసుకున్నారు. ప్రధాని మోడీ ఎవరికీ ఇవ్వని సమయం తనకు ఇచ్చారన్నారు. మోడీ తనకు గొప్ప ప్రేరణ, స్ఫూర్తినిచ్చారని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఎలా ఎదగాలో సూచనలు చేశారని, మోడీతో సమావేశం తర్వాత ఆయన మాటలు మననం చేసుకున్నానని పేర్కొన్నారు.సత్తెనపల్లి జగన్ పర్యటన నేపథ్యంలో నమోదైన కేసులపైనా మంత్రి లోకేశ్ స్పందించారు. "తమ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడదు. తప్పు చేసినవారిని చట్టప్రకారం శిక్షించి తీరుతాం. రాష్ట్రం తిరిగి గాడిన పెడటానికి కేంద్ర మంత్రులందరూ శ్రద్ధ చూపారు. రాష్ట్రానికి కావాల్సిన సహాయ సహకారాలు ఇస్తామని హామీ ఇచ్చారు. అమరావతి రాజధాని నిర్మాణంపై ప్రతి ఒక్కరిలో ఆలోచన ఉంది. అని మంత్రి లోకేశ్ తెలిపారు.జగన్ పాలనలో తప్పు చేసిన వారంతా శిక్ష అనుభవిస్తారని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. తప్పు చేసిన వారిని ఎవరిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఉన్న కేసుల విచారణ కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు అధికారం తమకు ఇచ్చింది జగన్, ప్రతిపక్ష నేతలపైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడటానికి కాదని స్పష్టం చేశారు. చట్టప్రకారం అందరికీ శిక్షపడేలా చేస్తామని హెచ్చరించారు. తమ ప్రభుత్వంలో ఎవరిపైనా కక్షసాధింపులు ఉండవని స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియాతో నారా లోకేష్ చిట్‌చాట్ చేశారు.రాష్ట్రంలో సుపరిపాలన కోసం ప్రజలు తమకు అధికారం ఇచ్చారని.. వ్యక్తిగత కక్షసాధింపుల కోసం కాదని మంత్రి నారా లోకేష్ అన్నారు. తప్పు చేసిన వారి పేర్లన్నీ రెడ్‌బుక్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కుటుంబసభ్యులతో కలవడం మరిచిపోలేనిదని చెప్పారు. క్రమశిక్షణతో ఉండాలని, ప్రకృతిని ప్రేమించాలని దేవాన్ష్‌కి ప్రధాని మోదీ చెప్పారని గుర్తుచేశారు. రెండు రోజులపాటు పలువురు కేంద్రమంత్రులను ఢిల్లీలో కలిశానని వివరించారు.

# వారికి విగ్రహాలు కట్టడం ఏంటి?'

ఈ క్రమంలో ఆమె వైఎస్ జగన్‌కి ప్రజా సమస్యల మీద పోరాటం చేయాలి కానీ బల ప్రదర్శనలు కాదని సూచించారు. వైఎస్ జగన్ బీజేపీకి దత్తపుత్రుడు కాబట్టి.. అన్ని అనుమతులు ఇవ్వడమే కాకుండా దగ్గరుండి బలప్రదర్శనలు చేయిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ క్రమంలో ప్రజా సమస్యల మీద పోరాటాలు చేసే కాంగ్రెస్‌కి మాత్రమే ఆంక్షలు విధిస్తారని ఆమె మండిపడ్డారు. జగన్ పర్యటనలకు ఎందుకు ఆంక్షలు లేవు ? సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలి అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు.మేము రాజధాని మీద పోరాటం చేయాలి అనుకుంటే హౌజ్ అరెస్ట్ చేస్తారు. స్టీల్ ప్లాంట్ కోసం చేసే దీక్షలు భగ్నం చేస్తారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పరామర్శల పేరు మీద చేసే యాత్రలకు ఆంక్షలు ఉండవా? అని ఆమె ప్రశ్నించారు. జగన్ మోడీ దత్త పుత్రుడు అని ఆంక్షలు పెట్టడం లేదా అని వైఎస్ షర్మిల దుయ్యబట్టారు. జగన్ దగ్గర డబ్బులు ఉన్నాయానా? పోలీసులను సైతం కొనగలడా అని మండిపడ్డారు. జగన్ పరామర్శ లో ఇద్దరు చనిపోతే.. దానికి బాధ్యులు ఎవరని ఆమె సీఎం చంద్రబాబును నిలదీశారు. 100 మందికి అనుమతి ఇస్తే వేల మంది ఎలా వచ్చారని ఆమె ప్రశ్నించారు. పోలీసు శాఖ చూస్తూ ఎందుకు ఉంది. ప్రేక్షక పాత్ర డిపార్ట్‌మెంట్ ఎందుకు పోషించిందని ఆరోపించారు.ఇంటెలిజెన్స్ విభాగం ఏం చేస్తుంది? జగన్ రాకముందే ఎందుకు వచ్చే జనాలను ఆపలేదు ? మీరంతా బీజేపీ మద్దతు దారులే అని ఆపకుండా ఉన్నారని ఆమె తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డి నాయకుడిగా సమాధానం చెప్పాలి. బెట్టింగ్ లో చనిపోయిన వారికి విగ్రహాలు కట్టడం ఏంటి ? సమాజం ఎటు పోతుందని వైఎస్ షర్మిల నిలదీశారు. ప్రజా నాయకుడిగా ప్రజా సమస్యల మీద పోరాటం చేయాలి సూపర్ సిక్స్ ఏమయింది అని అడగాలి. రాజధాని మీద, పోలవరం మీద ఉద్యమాలు చేయాలి. ప్రత్యేక హోదా ఏమైంది అని అడగాలి అంతేగాని బలప్రదర్శనలు చేసి ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరు ఇచ్చారు? ఈ ఘటన మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి బాధ్యులను కఠినంగా శిక్షించాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. బెట్టింగ్ లకు పాల్పడి ఆత్మహత్య చేసుకున్న వాళ్ల కుటుంబాలను పరామర్శిస్తారా? అంటూ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. బెట్టింగ్ లకు పాల్పడి, ఆత్మహత్య చేసుకున్న వాళ్లకు విగ్రహాలు కట్టడమేంటని ప్రశ్నించారు. జగన్ నిన్నటి పర్యటన కారణంగా ఇద్దరు వ్యక్తులు చనిపోయారని... వీరి మరణాలకు కారణమెవరని ప్రశ్నించారు. బల ప్రదర్శనలు చేసి ప్రాణాలు తీసే హక్కు ఎవరిచ్చారని మండిపడ్డారు. ఈ ఘటనపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ చేయాల్సింది బలప్రదర్శనలు కాదని... ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని హితవు పలికారు

# ఉగ్రవాదులను పెంచిపోషించే దేశాలకు నిధులు,రుణాలా..?

ఉగ్రవాదులను పెంచిపోషించే దేశాలకు నిధులు,రుణాలా..?

భారత ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. పాక్ పాలకులు ఉగ్రవాదులను పెంచిపోషిస్తున్నారని ధ్వజమెత్తారు. ఉగ్రవాదం విసురుతున్న సవాళ్లపై స్పందించకుండా కళ్లు మూసుకొని ఉంటే మానవత్వానికి ద్రోహం చేయడమే అవుతుందని తేల్చిచెప్పారు. స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం కెనడాలో జీ7 కూటమి సదస్సులో 'ఇంధన భద్రత' అంశంపై ప్రధాని మోదీ ప్రసంగించారు. సీమాంతర ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతిస్తున్న పాకిస్థాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రవాద దాడి ప్రతి భారతీయుడి ఆత్మ, గుర్తింపు, గౌరవంపై జరిగిన ప్రత్యక్ష దాడేనని తేల్చిచెప్పారు. ఉగ్రవాదానికి మద్దతిచ్చే ఏ దేశమైనా తగిన మూల్యం చెల్లించక తప్పదని పేర్కొన్నారు. ముష్కర మూకలను అంతం చేసే విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు తావు ఉండొద్దని ఉద్ఘాటించారు. ఉగ్రవాదాన్ని పోషకులను, ఉగ్రవాద బాధితులను ఒకే గాటన కట్టడం, ఒకేలా పరిగణించడం ఏమిటని నిలదీశారు. ప్రధాని మోదీ ఇంకా ఏం చెప్పారంటే...

నిజంగా నిజాయతీగా పని చేస్తున్నామా?

"ఉగ్రవాదం మానవత్వానికి బద్ధశత్రువు. ప్రజాస్వామ్య విలువలు పాటించే అన్ని దేశాలనూ ఉగ్రవాదం వ్యతిరేకిస్తోంది. ఉగ్రవాద భూతాన్ని సమూలంగా నాశనం చేయాలంటే ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా పనిచేయాలి. అన్ని దేశాలు ఐక్యంగా ఉంటేనే అనుకున్నది సాధించగలం. దురదృష్టవశాత్తూ మా పొరుగుదేశం ఉగ్రవాదులను ఉత్పత్తి చేసే కర్మాగారంగా మారిపోయింది. ప్రపంచ శాంతి, సౌభాగ్యాల కోసం.. ఉగ్రవాదులకు అండగా నిలిచే దేశాలను శిక్షించాలి. అలాంటి దేశాలను జవాబుదారీగా మార్చాలి. కానీ, వాస్తవ పరిస్థితి మరోలా ఉండడం ఆందోళన కలిగిస్తోంది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశాలకు నిధులు, రుణాలు ఇచ్చి సత్కరిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఉగ్రవాదంపై పోరాటంలో మనం నిజంగా నిజాయతీగా పని చేస్తున్నామా? ఉగ్రవాదం మన ఇంటి తలుపు తట్టినప్పుడు మాత్రమే ఉగ్రవాదానికి అసలైన అర్థాన్ని తెలుసుకుంటామా? ఉగ్రవాదులను ఎగదోస్తున్న వారిని, ఉగ్రవాద బాధితులను ఒకేలా చూడడం ఏమిటి? మన అంతర్జాతీయ సంస్థలు విశ్వసనీయత కోల్పోతున్నాయి. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో నిర్ణయాత్మక చర్యలు అవసరం.

ఇంధన భద్రత మన బాధ్యత

భవిష్యత్తు తరాల కోసం ఇంధన భద్రత సాధించడమే ఇప్పుడు మన ముందున్న అతిపెద్ద సవాలు. ఇంధన భద్రత సాధించడం కేవలం ప్రాధాన్యత మాత్రమే కాదు.. పౌరుల పట్ల మన బాధ్యత కూడా. ఇంధనం రంగంలో ప్రపంచ దేశాలు పరస్పరం సహకరించుకోవాలి. కలిసి పనిచేయాలి. 'నేనొక్కడినే కాదు.. మనమంతా' అనే స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. ప్రపంచంలో ఎక్కడైనా సంక్షోభాలు, అనిశ్చిత పరిస్థితులు ఏర్పడినప్పుడు ఇంధన సరఫరా లేక గ్లోబల్ సౌత్ దేశాలు నష్టపోవాల్సి వస్తోంది. వాటిపై అధిక భారం పడుతోంది. ఆయా దేశాల్లో ఆహార, ఇంధన, ఎరువులతోపాటు ఆర్థిక సంక్షోభాలు తలెత్తుతున్నాయి. తయారీ, రవాణా రంగాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. ఇలాంటి సమస్యల పరిష్కారానికి ఇంధన రంగంలో స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం. కృత్రిమ మేధ(ఏఐ)ను ప్రపంచ సౌభాగ్యం కోసం ఒక శక్తిగా మార్చాలి. డీప్‌ఫేక్స్ పెద్ద ముప్పుగా మారుతున్నాయి. దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి.

# ఆ ఇద్దరి మృతికి ఆయనదే బాధ్యత

'వైసీపీ అధినేత జగన్ పర్యటన సందర్భంగా ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. జగన్ కాన్వాయ్ తగిలి ఒకరు చనిపోగా.. ఎండలో ర్యాలీ తీసి మరొకరు మృతి చెందారు.వైసీపీ కార్యకర్త ఆత్మహత్య చేసుకుంటేనే రెంటపాళ్ల లో విగ్రహం ఆవిష్కరించిన జగన్.. మరి ఆయన పర్యటనలో ఇద్దరు మృతి చెందితే పట్టించుకోరా.' అని టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. సింగయ్య, జయవర్ధన్ రెడ్డి మృతికి జగనే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.జగన్ హయాంలో తాము ర్యాలీలకు పిలుపునిస్తే టీడీపీ నేతలను గృహ నిర్బంధాలు చేశారని గుర్తు చేశారు. అప్పటి రాక్షస పాలనలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ పర్యటలను కూడా అడ్డుకున్నారని మండిపడ్డారు. మూడు వాహనాలు, వంద మందితో వెళ్లాలని పోలీసులు చెప్పినా.. భారీగా వెళ్లి అరాచకం సృష్టించారని ఆరోపించారు. జగన్ పర్యటనలో నిబంధనలు ఉల్లంఘించడమే కాకుండా పోలీసులను కూడా పక్కకు నెట్టేశారని కన్నా ఆరోపించారు.లవైసీపీ అధినేత జగన్ పల్నాడు పర్యటన సందర్భంగా జరిగిన పరిణామాలపై టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, జగన్ పర్యటన ఓదార్పులా కాకుండా పల్నాడుపై యుద్ధం ప్రకటించినట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. నాగమల్లేశ్వరరావు మృతికి నూటికి నూరు శాతం జగనే కారణమని కన్నా ఆరోపించారు. పోలీస్ వేధింపుల వల్లే ఆయన ఆత్మహత్య చేసుకున్నారనడం అవాస్తవమన్నారు."నిన్న పల్నాడులో అరాచక ర్యాలీ నిర్వహించారు. ఈ పైశాచిక ప్రవర్తనతో ఇద్దరు చనిపోయారు" అని కన్నా మండిపడ్డారు. జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. జగన్ రాక్షస పాలనలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ లను బయటకు రాకుండా అడ్డుకున్నారని గుర్తుచేశారు. జగన్ బెదిరింపులకు భయపడేవారెవరూ లేరని స్పష్టం చేశారు. కమ్మవారిపై ద్వేషంతోనే అమరరాజా పరిశ్రమను తరిమేశారని, అమరావతిని సర్వనాశనం చేశారని కన్నా ఆరోపించారు. నిన్నటి ఘటనల్లో ఇద్దరి మృతికి జగనే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫలితంగానే ఈ మార్పు వచ్చిందన్నారు.

ఇది కేవలం ఒక సంకల్పమే కాదని, ఒక ఉద్యమంగా కొనసాగుతోందన్నారు. భారత్‌ను నక్సలిజం, టెర్రరిజం నుండి విముక్తి చేసి శాంతియుత, సుసంపన్న, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. బుధవారం హర్యానాలోని మానేసర్ లోని నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ క్యాంపస్ లో శౌర్యస్థల్ వద్ద విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎన్ఎస్జీ వీరులకు నివాళులు అర్పించి నివాస సముదాయాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ పేరు వినగానే మన కళ్ల ముందు బ్లాక్ క్యాట్ కమాండోలు వీరత్వమే కనిపిస్తోందన్నారు. ఉగ్రవాదంపై ఖచ్చితమైన దాడులు, హైజాక్ వ్యతిరేక ఆపరేషన్ల ద్వారా పౌరుల రక్షణ, బాంబ్ నిర్వీర్య కార్యకలాపాలు, జాతీయ విపత్తుల సమయాల్లో చేపట్టే సహాయక చర్యల సమయంలో ఎన్ఎస్జీ అసాధారణ ప్రతిభను చాటుతోందని ప్రశంసించారు.

# ఇరాన్ ఎప్పటికీ లొంగిపోదు

ఈ మేరకు టెలివిజన్‌లో ఆవేశ పూరిత ప్రసంగం చేశారు. తమ దేశంపై సైనిక చర్య తీసుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇజ్రాయెల్ దాడులకు పాల్పడి తీవ్రమైన తప్పు చేసిందని, దీనికి ఖచ్చితంగా ఆ దేశం శిక్ష అనుభవిస్తుందని స్పష్టం చేశారు. వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని నొక్కి చెప్పారు. ఆ దేశ పాలకులపై ఎటువంటి దయ చూపబోమని తెలిపారు. అమెరికా తీరుపైనా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ పై అమెరికా అటాక్ చేస్తూ తీవ్రమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ప్రస్తుత సైనిక వివాదంలో యూఎస్ పాల్గొనొద్దని, అలాంటి చర్య అమెరికా ప్రయోజనాలకు గణనీయమైన నష్టాన్ని కలిగిస్తుందన్నారు.ఇరాన్ తన భూభాగంపై జరిగే ఏదైనా దురాక్రమణకు కఠినంగా స్పందిస్తుందని ఖమేనీ ప్రకటించారు. ఆ దేశ సాయుధ దళాలు అప్రమత్తంగా ఉన్నాయని నొక్కి చెప్పారు. ఇజ్రాయెల్ దాడులను క్షమించబోమని ప్రతిజ్ఞ చేశారు. తమ భద్రతా బలగాలు మాతృభూమిని రక్షించడానికి ఎంతకైనా తెగిస్తాయని దీమా వ్యక్తం చేశారు. ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చిన నేపథ్యంలోనే ఖమేనీ పై వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది. అంతకుముందు ఖమేనీ యుద్ధం ప్రారంభమైందని ఎక్స్ లో పోస్ట్ చేశారు.ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధం వరుసగా ఆరో రోజూ కొనసాగింది. ఇరు దేశాలు క్షిపణులతో దాడులు చేసుకున్నాయి. బుధవారం తెల్లవారుజామునే ఇరాన్ దాడులకు పాల్పడటంతో ఇజ్రాయెల్ లో సైరన్లు మోగినట్టు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) తెలిపింది. మరోవైపు ఇజ్రాయెల్ సైన్యం ఇరాన్ అంతర్జాతీయ భద్రతా కార్యాలయాన్ని ధ్వంసం చేసింది. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు.

## ఇరాన్‌పై దాడి.. నేనేం చేస్తానో ఎవరికీ తెలియదు

ఆయతొల్లా అలీ ఖమేనీ హెచ్చరించిన సంగతి తెలిసిందే.తాజా పరిణామాలపై ట్రంప్ మరోసారి స్పందించారు. ఇరాన్ లేదా దాని అణుకేంద్రాలే లక్ష్యంగా దాడులు చేసే యోచనలో అమెరికా ఉందా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పష్టతనిచ్చేందుకు ట్రంప్ నిరాకరించారు. అయితే, టెహ్రాన్ హద్దులు దాటిందని, దీనిపై స్పందించడం ఇప్పటికే చాలా ఆలస్యమైందన్నారు. వచ్చేవారం చాలా కీలక పరిణామం చోటుచేసుకోవచ్చని, అంతలోపే జరిగే అవకాశం కూడా ఉందని చెప్పారు."వారం క్రితం.. ఇప్పటి పరిస్థితులకు చాలా తేడా ఉంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడుల్లో జోక్యం చేసుకుంటానో లేదో తెలియదు. నేనేం చేయనున్నానో ఎవరికీ తెలియదు" అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. వైట్‌హౌస్‌లో చర్చలు జరిపేందుకు ఇరాన్ ప్రతిపాదన చేసిందని చెప్పిన ఆయన.. ఎప్పుడు, ఏవిధంగా అనే విషయాలను వెల్లడించలేదు.

## 'రేవంత్‌కు చంద్రబాబుకు ఉన్న లాలూచీ ఏంటో'?

పేపర్ టైగర్ రేవంత్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ కవిత ప్రస్తుత రాష్ట్ర రాజకీయాలపై మీడియాతో మాట్లాడారు.'కేంద్ర బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని కోరుతూ తెలంగాణ జాగృతి తరుపున జులై 16,17,18న రైల్వే రోకోలు నిర్వహిస్తాం. రైల్వే వ్యవస్థను స్తంభింపజేస్తాం. బనక చర్ల ప్రాజెక్ట్ అపాలంటే ఢిల్లోలో ఉద్యమాలు చేయాలి. ఇక్కడ ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో ఒరిగేదేమీ లేదు. డిల్లీకి వెళ్ళే సీఎంలలో రేవంత్ గిన్నిస్ బుక్ రికార్డు. కేటీఆర్ ఏసీబీ విచారణ అంతా టైంపాస్‌నిరుపయోగంగా సముద్రంలోకి వెళుతున్న నీటిని రెండు రాష్ట్రాలు వాడుకోవాలి అని కేసీఆర్ చెప్పారు. లీకేజీ పాయింట్ తుపాకుల గూడెం బ్యారేజి వద్ద ఉండాలని కేసీఆర్ తెలిపారు. పోలవరం వద్ద లీకేజీ పాయింట్ పెడితే తెలంగాణకు అన్యాయం జరుగుతుంది.సీఎం రేవంత్ కేంద్ర ప్రభుత్వంతో తుపాకుల గూడెం వద్ద లీకేజీ పాయింట్‌ను చేపట్టాలని ఎందుకు చెప్పడం లేదు? రేవంత్‌కు చంద్రబాబుకు ఉన్న లాలూచీ ఏంటి? రేవంత్ నల్లమల టైగర్ కాదు..పేపర్ టైగర్ రేవంత్. చంద్రబాబు ప్రభుత్వం తెలంగాణపై అక్రమంగా నిర్మిస్తున్న నీటి ప్రాజెక్ట్‌లపై కోర్టుకు వెళ్తాం. బనక చర్ల ప్రాజెక్టును అడ్డుకుంటాం.కేటీఆర్‌పై ఏసీబీది టైం పాస్ విచారణ.ఇలాంటి విచారణలు చాలా చూశాం. హరీష్ రావుకు అస్వస్థత విషయం నాకు తెలియదు. నేను ఏ కార్యక్రమం చేసినా బీఆర్ఎస్ కార్యకర్తలు వస్తున్నారు. బీఆర్ఎస్‌కు తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థ' అని కవిత స్పష్టం చేశారు. నల్లమల పులిబిడ్డనంటూ గొప్పగా చెప్పుకొనే.. రేవంత్‌రెడ్డి ఆ ప్రాంతానికి నష్టం కలిగించేలా ఏపీ జల దోపిడీకి పాల్పడుతుంటే బనకచర్ల ప్రాజెక్టుపై ఎందుకు మాట్లాడడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. తెలంగాణకు నష్టం జరుగుతున్నా పట్టించుకోని ఆయన పులిబిడ్డ కాదు.. కేవలం పేపర్ టైగర్ మాత్రమేనని విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని వెల్లడించారు. గోదావరి జలాలను తరలించుకు వెళ్లేందుకు కేసీఆర్ ఒప్పుకొన్నారని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కేంద్రం నుంచి బీసీబిల్లును సాధించేందుకు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జూలై 17న రాష్ట్రంలో రైల్ రోకో కార్యక్రమం చేపడతామన్నారు.

# జగన్ దిగజారుడు రాజకీయాలకు ఇదే నిదర్శనం

మాజీ సీఎం జగన్ సత్తెనపల్లి, పల్నాడు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తన నేతలు కార్యకర్తలతో వ్యవహరించిన తీరును రాష్ట్ర ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.అలాగే మీడియాతో మాట్లాడుతూ.. కుల ప్రస్తావన తీసుకురావడంతో మాజీ సీఎం, వైసీపీ అధినేత పై ప్రతిపక్షాలు, నేటిజన్లు ఫైర్ అవుతున్నారు. ఈ క్రమంలో టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు ఎక్స్ వేదికగా జగన్ మాటలపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన తన ట్వీట్‌లో "అధికారంలో ఉండగా కులాల కుమ్ములాట్లను ప్రోత్సహించిన జగన్మోహన్ రెడ్డి మరోసారి కుల ప్రస్తావనతో లబ్ధి పొందాలనుకోవడం ఆయన రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం.వైసీపీ అధికారంలో ఉండగా కమ్మ ప్రాతినిధ్యం లేకుండా రెండో విడత కేబినెట్‌ను నడిపించి.. కమ్మ కులానికి అన్యాయం జరిగిపోతుందని ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది. ప్రజల్లో వైషమ్యాలను రెచ్చగొట్టడానికి జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తూ.. తన నిజ స్వరూపాన్ని బయట పెట్టుకున్నారు. ఏడాది క్రితం జరిగిన పల్నాడు సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామం సంఘటనను ఇప్పుడు తెరపైకి తీసుకు రావడం వెనుక వైసీపీ రాజకీయ కుట్ర కోణాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ముఖ్యమంత్రి హోదాలో పని చేసి.. పోలీస్ అధికారుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేలా "సినిమా చూపిస్తాం.. బోను ఎక్కిస్తాం.." అంటూ చవకబారు వ్యాఖ్యానాలు చేయడం జగన్మోహన్ రెడ్డి కుసంస్కారానికి పరాకాష్ట." అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

## ప్రశ్నిస్తానన్న పవన్.. ఏమైపోయావ్?

పశ్చిమగోదావరి: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలు మోసపోయారని.. రాష్ట్రంలో ఎక్కడ అన్యాయం జరిగిన ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ ఏమైపోయారంటూ మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ నిలదీశారు. ఆయన "జగన్ అంటే నమ్మకం-చంద్రబాబు అంటే మోసం" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ.. ఏపీలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి లోకేష్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారంటూ మండిపడ్డారు."చంద్రబాబు 1 లక్ష 50 కోట్ల రూపాయలు అప్పు తెచ్చి తమ యంత్రాంగానికి దోచిపెడుతున్నారు. యువగళం పాదయాత్రలో జాబ్ క్యాలెండర్ ఇస్తానన్న లోకేష్ ఆ హామీ మరిచిపోయారా?. తల్లికి వందనం పథకంపై కూటమి నాయకులు డబ్బులు కోరుకుంటున్నారు. ఏడాది కూటమి పాలనలో స్త్రీ శక్తి పథకం డబ్బులు ఎవరికీ వేశారు?. రాష్ట్ర మహిళలు ఉచిత బస్సులో ప్రయాణిస్తున్నారా?. ఏ ఆగస్ట్‌లో ఈ ఉచిత బస్సు అమలు చేస్తారు?" అంటూ కొట్టు సత్యనారాయణ ప్రశ్నించారు."కూటమి పాలనలో వ్యవసాయ రంగంలో పూర్తిగా దెబ్బతింది. ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీస్తారని రాష్ట్రంలో డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. వైఎస్ జగన్ హయాంలో డీబీటీ ద్వారా నేరుగా ప్రజల అకౌంట్‌లో డబ్బులు జమ చేసేవాళ్లం. పోలవరం ప్రాజెక్టు సృష్టికర్త వైఎస్సార్‌పై కూడా విమర్శలు చేస్తున్నారు. 1 లక్ష 50 వేల కోట్లలో పోలవరానికి ఎంత కేటాయించారు?. మైనింగ్ కార్పొరేషన్‌లో గనులకు వచ్చే లక్షల కోట్ల రూపాయల మధ్యవర్తుల జేబుల్లోకి వెళ్తున్నాయి" అని కొట్టు సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు."పిఠాపురంలో జనసేన కార్యకర్త అన్యాయన్నీ ప్రశ్నించాడని ఊరు నుంచి వెలివేస్తే పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించలేదు. సీఎం చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేస్తే వీడియో కాల్‌లో పరామర్శిస్తారా?" అంటూ కొట్టు సత్యనారాయణ మండిపడ్డారు.

## ప్రజాస్వామ్యాన్ని రప్పా రప్పా నరుకుతారా?

ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ సత్తెనపల్లి నియోజకవర్గంలో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జగన్ పర్యటన నేపథ్యంలో వైసీపీ శ్రేణులు అత్యుత్సాహం ప్రదర్శించారు.2029 తామే అధికారంలోకి వస్తామని, అప్పుడు ఒక్కొక్కడిని యాట తలలు నరికినట్లు నరుకుతామంటూ రెచ్చగొట్టే ప్లకార్డులు ప్రదర్శించారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు.అయితే.. వైఎస్ జగన్ పర్యటనలో చోటుచేసుకున్న పరిస్థితులపై ఏపీ ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అరాచక వాదులను వెంటబెట్టుకుని భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తామంటూ ఫ్లెక్సీలే పెడుతున్నారని మంత్రి ఆరోపించారు. ఈ క్రమంలో గత ఐదేళ్ల అరాచక పాలనను ప్రజలు రప్పా రప్పా నరికేశారని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు.ప్రజలు ఓడించినా తీరు మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా భయపెట్టాలనే చూస్తున్నారు. మాజీ సీఎం జగన్ రప్పా రప్పా నరుకుతామనే ఫ్లెక్సీని ఖండించాల్సింది పోయి సంతోషం అంటున్నారంటే హింసను ప్రేరేపించడం కాదా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని రప్పా రప్పా నరుకుతారా? అంటూ మంత్రి పయ్యావుల ఆగ్రహం వ్యక్తం చేశారు. గంజాయి బ్యాచ్‌ని, రౌడీలను జగన్ పరామర్శిస్తారా? నీ పర్యటనలో ఇద్దరు చనిపోతే కనీసం పరామర్శించరా? భయపెట్టి రాజ్యం చెలాయించాలన్నట్లుగా జగన్ తీరు ఉందని దుయ్యబట్టారు. అధికారంలో ఉన్నప్పుడు అధికారులను భయపెట్టారు. ఇప్పుడు అధికారం పోయే సరికి రౌడీలను సమాయత్తం చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు.

## డిమాండ్లు సాధించేంతవరకు పోరాటం ఆపం జేపీసీ జిల్లా అధ్యక్షుడు సూరి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 21 (శుభోదయం న్యూస్): ప్రభుత్వం మా డిమాండ్లను పరిష్కరించే అంతవరకు మా పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని జేపీసీ జిల్లా అధ్యక్షుడు సూరి పేర్కొన్నారు మున్సిపల్ ఇంజనీరింగ్ ఔ టుస్కోరింగ్ ఉద్యోగులు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు ఈ సందర్భంగా జేపీసీ జిల్లా అధ్యక్షుడు సూరి మాట్లాడుతూ ప్రభుత్వం తమకు 13 వేల వేతనాన్ని అందిస్తుందని సమాన పనికి సమాన వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు దీంతోపాటు పదవి విరమణ తర్వాత వచ్చే అన్ని సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు తమను రెగ్యులర్ ఉద్యోగులుగా చేయాలన్నారు.

## అంతర్జాతీయ 11వ యోగా దినమును జయప్రదం చేయండి : తాసిల్దార్ రమాదేవి



- పల్లె రామాంజనేయులు జూన్ 21 (శుభోదయం న్యూస్): అంతర్జాతీయ 11వ యోగా దినమును జయప్రదం చేయాలని తాసిల్దార్ రమాదేవి పిలుపునిచ్చారు శుక్రవారం ఆమె తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారుఆదివారం స్థానిక రైల్వే క్రీడా మైదానంలో అంతర్జాతీయ యోగా దినమును పురస్కరించుకొని యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు యోగా చేయడం వల్ల ఆరోగ్యముతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఆమె వెల్లడించారు.

## శివయ్య సేవలో జాతీయ మహిళా కమిషనర్



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) :జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని శుక్రవారం జాతీయ మహిళా కమిషనర్ డాక్టర్ అర్చన మంజందర్ దర్శించుకున్నారు,దక్షిణ గాలిగోపురం వద్ద ఆలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద వేద పండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా రెపరెపలాడాలి.



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : జులై ఏడో తారీఖు న ఎమ్మార్పీఎస్ 31 ,వ ఆవిర్భావ దినోత్సవాన్ని గన్నవరం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ దిమ్మలను నిర్మించి ఘనంగా ఘనంగా చేయాలని



ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు కృష్ణా జిల్లా ఇంచార్జ్ జలదంకి నరసింగరావు మాదిగ పిలుపునిచ్చారు సూరంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాదిమ్మకు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు జూలై ఏడో తేదీన ఎమ్మార్పీఎస్ 31వావిర్భవ దినోత్సవం అని ప్రతి గ్రామలలో జండా దిమ్మల నిర్మించి అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరపాలని కోరారు ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి కోటా కృష్ణమోహన్ మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ బాధ్యులు మంద వేణు మాదిగ సూరంపల్లి మాజీ సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరరావు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ మాదిగ ప్రధాన కార్యదర్శి పులపాక మహేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు పులపాక బాబురావు మాదిగ వంగూరు మరీదాసు మాదిగ నందేటి ఛత్రపతి మాదిగ గుడ్డేటి ఏసుబాబు కిషోర్ పులపాక రాజేష్ మాదిగ దేవరపల్లి ఈశ్వర్ పులపాక రవీంద్ర గుడ్డేటి దినేష్ దేవరపల్లి చంటి దేవరపల్లి కిషోర్ అంబేద్కర్ మొదలగువారు పాల్గొన్నారు

# సంసిద్ధత కార్యక్రమం



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) :జూన్ 20 బాపులపాడు మండలం వీరవల్లి ఆర్ పి హెచ్ కాలనీ యం.పి.పి.పాఠశాల నందు విద్యాశాఖ ఐ.సి.డి.ఎస్ సంయుక్తంగా కలసి సంసిద్ధత కార్యక్రమం (టి.ఎల్.ఎమ్.మేళా) నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచి అనిత మాట్లాడుతూ ప్రభుత్వం సమకూర్చే వివిధ పథకాలను వివరించడమైనది. తల్లికి వందనం , ఎస్.ఆర్.కే.వి.ఎమ్ స్టూడెంట్ కిట్స్ ,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన కృష్ణ వివరించారు. 3,4 సంవత్సరములు నిండిన పిల్లలను అంగన్వాడీ మరియు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సరియైన సమయంలో చేర్పిస్తే పిల్లలు సంపూర్ణ మూర్తిమత్వం తో పాటు సమగ్ర అభివృద్ధిని సాధిస్తారని మోహన కృష్ణ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో" యోగ" మరియు" బాల్య వివాహాలు- కలిగే నష్టాలు" పై తల్లిదండ్రుల కు అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో వీరవల్లి గ్రామ సర్పంచి పిల్లా అనిత , ఐసిడియస్ గన్నవరం ప్రాజెక్టు సి.డి.పి.వో మంగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన కృష్ణ వీరవల్లి సెక్టారు అంగన్వాడీ సూపర్వైజర్ ఝాన్సీ , ,పాఠశాల ఉపాధ్యాయులు రత్నకుమారి, స్వర్ణ లత,ఉమా అంగన్వాడీ కార్యకర్తలు హేమలత, రమాదేవి తదితరులు, ఎస్.ఎస్.ఎ. నుంచి ఏ.మ్.వో శ్యామ్ , ప్రధమ్ జిల్లా కో ఆర్డినేటర్ శివ విద్యార్థులు మరియు తల్లులు పాల్గొన్నారు.

## జాయింట్ పట్టాదారు భూముల ను ఉచితంగా షబ్ డివిజన్ చేయించుకోవాలి : తహసిల్దార్ వెంకటేశ్వరరావు



యర్రగొండపాలెం, నియోజకవర్గ ఇంచార్జి - కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): నామ మాత్రపు దరఖాస్తు రుసుము 50 రూపాయలు సచివాలయంలోచెల్లించి జాయింట్ పట్టాదారు భూములను ఉచితంగా సబ్ డివిజన్ చేయించుకోవాలని తహసిల్దార్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు.గతంలో సబ్ డివిజన్ కొరకు 500 రూపాయల రుసుము కు .మినహాయింపు ఇచ్చి కేవలం 50 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.రాష్ట్రంలో రీ సర్వే కాబడిన గ్రామాలయందు జాయింట్ పట్టాదారులా నమోదు కాబడిన రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలయిన అన్నదాత సుఖీభవ,తల్లికి వందనం పథకాలను పొందు టలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగిన చుటకుగాను ప్రభుత్వం ప్రత్యేక సబ్ డివిజన్. డ్రైవ్ ను చేపట్టిందని ఆయన తెలిపారు.ఈ సబ్ డివిజన్ ఉచిత సేవ జూన్ 30 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుందని ఆయన తెలిపారు.

## బోగోలుతాసిల్దార్ కార్యాలయంలో "రెవెన్యూడే"



(శుభోదయం న్యూస్) బిట్రగుంట:రెవిన్యూడేసందర్భంగాబోగోలుమండలతహసిల్దార్ కార్యాలయంలోశుక్రవారం రెవిన్యూడేనుతాసిల్దార్ సానాశ్రీనివాసరెడ్డిఆధ్వర్యంలో ఘనంగానిర్వహించడంజరిగినది.





కార్యక్రమంలోరెవిన్యూవ్యవస్థ ఔనత్యాన్నివివరిస్తూ,రెవిన్యూ శాఖద్వారాప్రజలకుఅందించే వివిధరకాలసేవలుగురించి ప్రజలకువివరించారు.అనంతరం రెవెన్యూశాఖలోసేవలందించి పదవివిరమణచేసినగ్రామ రెవెన్యూఅధికారితిరగాబతిన మాల్యాద్రినిసత్కరించడం జరిగింది.పైకార్యక్రమానికిముఖ్య అతిథులుగాజిల్లాసర్వేఅధికారి వై.నాగశేఖర్,కావలి డిప్యూటీఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఆర్. శ్రీనివాసరావు,డిప్యూటీ తహసిల్దార్ భరత్ మరియు కార్యాలపుసిబ్బంది,గ్రామరెవెన్యూ అధికారులుసర్వేశాఖమరియు గ్రామరెవెన్యూసహాయకులు పాల్గొనడంజరిగినది.

## కార్మికహక్కులసాధనకు సమాయత్తంకండి-సిపియం



(శుభోదయంన్యూస్)బిట్రగుంట: కేంద్రరాష్ట్రప్రభుత్వాలు అవలంబిస్తున్నకార్మికవ్యతిరేక విధానాలకునిరసనగాఈనెల 22ననిర్వహించనున్న మహాసభలకుభారీగాతరలివచ్చి కార్మికులహక్కులసాధనకు సమాయత్తంకావాలనిశుక్రవారం మండలసిపిఎంశాఖ పిలుపునిచ్చింది.ఈమేరకు బోగోలుసిపిఎంపార్టీ కార్యాలయంలోసమావేశం నిర్వహించిఇటీవలకేంద్రరాష్ట్ర ప్రభుత్వాలుఅమలుచేస్తున్న ప్రభుత్వసంక్షేమపథకాలు అల్పాదాయవర్గాలైనభవన నిర్మాణకార్మికులకు,అంగన్వాడీ, ఆశావర్కర్లకు,కాంట్రాక్టు ఉద్యోగులకువర్తింపచేయాలని డిమాండుచేశారు.పైకార్యక్రమంలో సిపిఎంనాయకులుతుమ్మల వెంకయ్య,చల్లనరహరి,తుమ్మల సీనయ్య,ఎస్.కెబాదుల్లా,ఎస్.కె జిలాని,విజయకుమార్,అన్వర్ భాష,పొట్లూరిశ్రీనివాసులు తదితరులుపాల్గొన్నారు

## భారీ జనసంద్రంలో కోలా ఆనంద్ పుట్టినరోజు వేడుకలు



శ్రీకాళహస్తి రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):భారీ జనసంద్రంలో కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీకాళహస్తీశ్వరా స్వామీవారి దర్శనం చేసుకుని, స్వామీ అమ్మవార్ల ఆశీస్సులుతో ప్రారంభమైన కోలా ఆనంద్ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా వాడవాడలా నుంచి వేలాదిగా వచ్చిన పార్టీల అతీతంగా



నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఘనంగా పుట్టినరోజు సందర్భంగా పలువురు దుశ్శాలవులు కప్పి, గజ పూలమాలలతో సత్కరించి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ కార్యకర్తలు, నాయకులు,అభిమానులు, శ్రేయోభిలాషులు కోలా ఆనంద్ పుట్టినరోజు సందర్భంగా పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు కోలాహలంగా నిర్వహించారు.ప్రజా సంక్షేమం కోరే ప్రజా సేవకుడు,నిరంతర శ్రామికుడు,ప్రజల కోసం,ప్రగతి కోసం,నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ప్రజానాయకుడు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ అని పలువురు సిటిజన్లు చర్చించుకుంటున్నారు.అందులో భాగంగానే వాడవాడలా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి అద్భుతమైన పాలన అందిస్తూ ఏడాది కాలం పూర్తి చేసుకుందని, దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ,రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల సుధీర్ రెడ్డి ఎంతో అభివృద్ధిని సాధిస్తున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి కోలా ఆనంద్ అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,శ్రేయోభిలాషులు, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో పాటు తితిదే పాలకమండలి సభ్యులు శ్రీ భాను ప్రకాష్ రెడ్డి,తుడా చైర్మన్ శ్రీ డాలర్స్ దివాకర్ రెడ్డి,వివిధ ప్రాంతాల్లో నుంచి తరలి వచ్చి పార్టీలకు,కుల మతాలకు అతీతంగా రాష్ట్ర బీజేపీ కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కి ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.

## దేశానికి రెవెన్యూ శాఖ కీలకం : తాసిల్దార్ సౌజన్య లక్ష్మి.



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ శుభోదయం న్యూస్) మండల పరిధిలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో రెవిన్యూ డే తాసిల్దార్ సౌజన్య లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది అందులో భాగంగా ఆమె మాట్లాడుతూ దేశానికి రెవెన్యూ శాఖ కీలకమని , శాతవాహనుల కాలం నుంచి బ్రిటిష్ పాలన వరకు భారతదేశంలో రెవెన్యూ ప్రాధాన్యతను వివరించారు, నేటికి రెవెన్యూ శాఖ గ్రామాల వరకు విస్తరించిందన్నారు, నాటి తాసిల్దార్ వ్యవస్థ నేటికి కొనసాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## బాలురకు పెన్నులు నోటు పుస్తకాలు పంపిణీ






గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 21 (శుభోదయం న్యూస్) : నారా భువనేశ్వరి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారంశాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సూచన మేరకు అమృత వర్షిని బాల కళ్యాణ ఆశ్రమం లో అనాధ విద్యార్థులకు దాదాపు 50 మందికి నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో నారా భువనేశ్వరి జన్మదినం సందర్భంగా నోటు పుస్తకాలు, పెన్నులు ఉచితంగా అందించారు. ముఖ్య అతిథిగా అనంతపురము జిల్లా టిడిపి డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు హాజరై కేకును కట్ చేసి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఆమె మాట్లాడుతూ భువనేశ్వరి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరినారు. ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ మనము నారావారి కుటుంబానికి ఎల్లవేళలా రుణపడి ఉండాలని అలాగే భువనేశ్వరి ఆయురారోగ్యాలతో నిండు నూరేళు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, టిడిపి కౌన్సిలర్ ఆంజనేయులు, టిడిపి సీనియర్ నాయకులు దబ్బర నారాయణ, కదిరప్ప, ఫయాజ్, హరి తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు శ్రీకాళహస్తి పట్టణంలోని త్రిశూలంబ గుడి దగ్గర బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటే విధంగా కోలాహలంగా యువకులు ఉత్సాహంగా కోల ఆనంద్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పేదల పెన్నిధి అన్నా అంటే నేనున్నానంటూ ఆపదలో ఉన్న వాళ్ళని ఆదుకుంటున్న గొప్ప మనసున్న వ్యక్తి అంటూ బాలాజీ ఆనంద్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భారీ కేకు కట్ చేసి బాణా సంచారంతో స్వాగతం పలుకుతూ 500 మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఆనంద్ అన్న చేతుల మీదుగా నిరుపేదలకు అన్నదానం చేయించారు. ఈ కార్యక్రమంలో మమత, సిద్ధు రాయల్, సాయి, నవీన్, పోలా ఆనంద్ యువత, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## లేపాక్షి లో యోగ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం ..



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్) లేపాక్షి వీరభద్రాలయ ప్రాంగణము లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని ఏపీ ఎం ఐ పి పిడి సుదర్శన్, ఎంపీడీవో నరసింహమూర్తి మండల అధికారులకు పిలుపునిచ్చారు సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ శనివారం ఉదయం 6:30 నుంచి 8:30 గంటల వరకు అంతర్జాతీయ యోగ కార్యక్రమం ఉంటుందన్నారు మండల పరిధిలోని అధికారులు అనాధికారులు విద్యార్థులు ప్రజలు పాల్గొనే విధంగా చూడాలన్నారు.

## కొల్లు రవీంద్ర కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కోట



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసిన తెదేపా రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి సోషల్ మీడియా కన్వీనర్ మంగళ ప్రభాకర్, తిరుపతి పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ కొల్లు రవీంద్ర ని కలిసి శ్రీకాళహస్తీశ్వరుని శేష వస్త్రం,తీర్థ ప్రసాదాలు అందజేశారు. కొల్లు రవీంద్ర నాయి బ్రాహ్మణ ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

## తెలుగుగంగ కాలువలో గల్లంతైన వ్యక్తి మృతి



వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ వీసీ సుబ్బరాయుడు శుభోదయం న్యూస్ తిరుపతి జిల్లా డక్కిలి మండలం డక్కిలి కి చెందిన పల్లపు శ్రీను వయసు 24 అనే వ్యక్తి తెలుగు గంగకాలువ లో స్నేహితులతో కలిసి ఈతకి వెళ్లి గల్లంతు అయ్యాడు..గాలింపు చర్యలు చేపట్టిన కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులకు నర్స నాయుడు పల్లి గ్రామం సమీపంలో ప్రవహిస్తున్న తెలుగు గంగా కాలువలో మృతదేహం లభ్యమైనది. వెంటనే వారికి సమాచారం అందించగా పోలీసు వారు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెంకటగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగినది. ప్రమాదానికి కారణమైన విషయాలు తెలియవలసి ఉంది...

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన నాయకులు.




బీర్కూర్ మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలం దామరంచ గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లకు ధమరంచ గ్రామం లో లబ్ధిదారులు సువర్ణ రాజుకు కు మంజూరు పత్రాలు అందచేసి భూమి పూజ చేసిన నాయకులు ఈ కార్యక్రమం లో శంకర్, లక్ష్మీనారాయణ,నబి,హైమద్,ఆంజనేయులు,పాపయ్య తదితరులు పాల్గొన్నారు

## మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులు నేడు బీర్కూరు మండల కేంద్రం లో ప్రధాన కూడలి గాంధీ చౌక్ లో మాదకద్రవ్యాల నిర్మూలన మరియు అక్రమ రవాణా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ శివకుమార్, అరవింద్, డీ వార్డెన్ సంగీత, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే పోచారం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): హైదరాబాద్ లోని తన కార్యాలయంలో బాన్సువాడ నియోజకవర్గం నసరుల్లాబాద్ మండలం దుర్కి గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ బీఎస్సీ



నర్సింగ్ కళాశాల భవన సముదాయ పనులపై సంబంధిత అధికారులతో, కాంట్రాక్టర్ తో సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి.సమావేశంలో పాల్గొన్న కాంట్రాక్టర్ మరియు ఆర్&బి అధికారులు ఎస్సీ డిఈప్రభుత్వ డీఎస్సీ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను ఉద్దేశించి పోచారం మాట్లాడుతూ...రూ. 40 కోట్లతో బాన్సువాడ నియోజకవర్గం, నసరుల్లాబాద్ మండలం దుర్కి గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ కళాశాల భవన సముదాయ పనులను త్వరితగతిన పూర్తి చేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి.బాన్సువాడను విద్య, వైద్య రంగానికి హబ్ గా తీర్చిదిద్దుతున్నాం.ఈ నర్సింగ్ కళాశాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలి.బాలికలకు విద్య ఎంతో అవసరం, విద్యతోనే సామాజికంగా, ఆర్థికంగా మార్పు వస్తుంది.

## రైతు భరోసా నిధుల విడుదలకు డిమాండ్ చేస్తూ పటాన్చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ధర్నా




జిన్నారం: (శుభోదయం న్యూస్) పటాన్చెరు ఇంచార్జి భాస్కర్: జిన్నారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణం లో రైతులకు న్యాయం కోసం రేపు ఉదయం 10 గంటలకు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు,జిల్లా ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్,కొత్త ప్రభాకర్ రెడ్డి,సునీత లక్ష్మ రెడ్డి, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, హాజరవుతారు. కావున పఠాన్ చెరువు నియోజకవర్గం స్థాయి ప్రజాప్రతినిధులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉప సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, సొసైటీ చైర్మన్ లు, సొసైటీ డైరెక్టర్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, మాజీ గుడి చైర్మన్ లు, గుడి డైరెక్టర్లు, భీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సభ్యులు, భీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు, భీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులు, భీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు, మీడియా మిత్రులు మరియు కార్యకర్తలు అందరూ హాజరు కాగలరు.

## అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఖైరతాబాద్ నియోజకవర్గం అధ్యక్షులుగా తలారి సునీల్ కుమార్ నియామకం




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), జూన్ 20:గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ని ఖైరతాబాద్ నియోజకవర్గం ఇందిరానగర్ బస్తి లో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ హైదరాబాద్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సంగం జాతీయ కోఆర్డినేటర్ యస్. వరుణ్ కుమార్, తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయకుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు విచ్చేశారు. అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఖైరతాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు గా ఇందిరానగర్ బస్తి కి చెందిన తలారి సునీల్ కుమార్ ను,




ప్రధానకార్యదర్శి గా మహమ్మద్ యూసఫ్, కోశాధికారిగా తణుకుల నాగరాజు లకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని నియోజకవర్గం లో అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేస్తూ దళితుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. వక్తలు మాట్లాడుతు అంబేద్కర్ చిన్న తనం నుండే అనేక కష్టాలను, అంటరానితానాన్ని ఎదుర్కొని ప్రపంచ మేధావి స్థాయి కి ఎదిగారు అని మన దేశానికి భారత రాజ్యాంగాన్ని రచించి మహిళాల హక్కుల కోసం పోరాడి తన న్యాయ శాఖ మంత్రి పదివికి రాజీనామా చేశారు. కొట్లాది మంది కోసం తన కుటుంబాన్ని పిల్లని త్యాగం చేశారు. బాబాసాహెబ్ అందరివాడు అని కొందరి వాడు కాదు అని వక్తలు తెలిపారు. పదవులు పొందిన వారు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్ జయప్రకాష్ , గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్కనాగరాజు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు, పద్మారావు,రాష్ట్ర కార్యదర్శి అప్పలరాజు, కోశాధికారి బాపనపల్లి ప్రమోద్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శంకర్బాబు , గ్రేటర్ ఉపాధ్యక్షులు మంజుల,ప్రొఫెసర్ వెంకటదాస్,గ్రేటర్ ఉపాధ్యక్షులు,సాతిరి వినయకుమార్, కర్కమహేష్, రవి,మంజుల,తదితరులు పాల్గొన్నారు.

## నార్త్ లాలగూడ శ్రీరామ మందిరం నూతన కమిటి ఎన్నిక..

### సికింద్రాబాద్ ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్, ఆదం భరత్ కుమార్ ప్రత్యేక శ్రద్ధతో..



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్):సికింద్రాబాద్ నియోజకవర్గం, అడ్డగుట్ట డివిజన్ నార్త్ లాలగూడ శ్రీ రామ మందిరము చాలా పురాతనమైన ఆలయం, ఈయొక్క ఆలయం గత మూడు నాలుగు తరాలు పూజలు నిర్వహించిన చరిత్ర. అలాంటి




ఆలయానికి గత పది సంవత్సరాలు పాలించిన ప్రభుత్వం కనీసం దేవాలయ కమిటిని వేయకుండా దేవాలయ అభివృద్ధికి అడ్డుపడింది. ఈ క్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్, సోదరుడు ఆదం భరత్ కుమార్ చొరవతో ఈయొక్క కమిటిని నియమించడం జరిగింది.ఈయొక్క కార్యక్రమం ఆలయ ఈవో రవికాంత్, ఇన్స్పెక్టర్ ఆండాలు చేతులు మీదుగా ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది.ఇ. బి. రాజారావు చైర్మన్ గా, దొమ్మాటి శివకుమార్, శ్రీనివాస్, సంతోష్ చారి, జగదీష్, శంకర్, శైలజ ట్రస్ట్ బోర్డ్ మెంబర్లుగా,ఎక్సఫిషియో మెంబర్ గా నాగరాజు ప్రమాణస్వీకారం చేశారు.ఈసందర్భంగా కమిటి వారు మాట్లాడుతూ మాకు ఈయొక్క దేవాలయమునకు సేవచేసే భాగ్యం కలిగించి నందుకు ఆదం కుటుంబానికి ప్రతేక ధన్యవాదములు తెలిపారు. ఈయొక్క కార్యక్రమంలో చిలకలగూడ కట్ట మైసమ్మ దేవాలయం చైర్మన్ గుంటి కృష్ణ, మరియు కమిటీ సభ్యులు, తుకారం గేట్ పహాడీ హనుమాన్ దేవాలయం చైర్మన్ మేకల లక్ష్మణ్ ప్రసాద్, మరియు కమిటీ సభ్యులు, బోయిన్పల్లి మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ ఆమెర్, కాంగ్రెస్ నాయకులు మంద ప్రభాకర్, రమేష్, నిస్సార్, హమీద్, రామ లీల, వరలక్ష్మి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

## మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవి అంత్యక్రియలో పాల్గొన్న సోదరా రామకృష్ణ



పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్):ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో బుధవారం జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యులు, నార్త్ తెలంగాణ డివిజన్ కమిటీ మరియు స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి కీ,,శే,,గాజర్ల రవి అలియాస్ (గణేశ్, ఉదయ్) స్వగ్రామమైన భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో గాజర్ల రవి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి అంతిమయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ కార్పొరేటర్ సోదా కిరణ్, బిసింధర్, పరకాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఏకు రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు మునిగంటి విష్ణువర్ధన్, బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా డ్రైనేజ్ కట్టడాలు



శేర్లింగంపల్లి, మియాపూర్ ప్రతినిధి- హేమాప్రియ (శుభోదయం న్యూస్): మియాపూర్ మక్త సమీపంలో నివాసం ఉంటున్న ప్రజా షెల్టర్స్ అపార్ట్మెంట్ వాసుల యొక్క పరిస్థితి దయనీయకంగా మారింది ప్రజయ్ షెల్టర్స్ అపార్ట్మెంట్ కాలనీ పక్కన ఉన్న జన చైతన్య కాలనీ కి సంబంధించిన డ్రైనేజ్ పైప్ లైన్ నీ ఎవరి అనుమతి లేకుండా ప్రజయ్ షెల్టర్స్ అపార్ట్మెంట్ లేఅవుట్ లోకి అక్రమంగా మళ్ళించినా రు దీనితో తీవ్ర సమస్యలు నెలకొన్నవి జన చైతన్య కాలనీవాసులను ప్రజయ్ షెల్టర్ అసోసియేషన్ వారు నిలదీసి ప్రశ్నించగా వారు పట్టించుకోకపోవడం పలు అనుమానాలు తలెత్తుతున్నవి ప్రజయ్ షెల్టర్స్ లే అవుట్ కు సంబంధించిన అనుమతి ఎవరి ద్వారా పొందారు?ఎవరి ఆధ్వర్యంలో ఇంత పకడ్బందీగా దర్జాగా ఎవరికి తెలియకుండా డ్రైనేజ్ మళ్లించడానికి గల కారణాలు తెలియజేయాలని అసోసియేషన్ వారు ప్రశ్నించారు దీని వెనుక ఎవరి హస్తం ఉంది అనే అనుమానాలు తలెత్తుతున్నవి జన చైతన్య కాలనీ నుండి వచ్చే మురుగునీరు వలన దుర్వాసన దోమల



పెరుగుదల చిన్నపిల్లలకు డెంగ్యూ మలేరియా వంటి ఆరోగ్యానికి హానికరమైన పరిస్థితు లను ఇప్పటికే ఎదుర్కొంటున్నారు ఈ డ్రైనేజ్ మళ్లింపు వలన పలు కుటుంబాలు ఆసుపత్రి బారిన పడినవి సమస్య తీవ్రత ను ఎప్పటికప్పుడు అసోసియేషన్ వారు అడిగినప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడంతో ఇక్కడ నివసిస్తున్న వారు అయోమయపరిస్థితిలో ఉన్నారు దాదాపు 210 కి పైగా కుటుంబాలు ఈ సమస్యతో గత ఐదు, ఆరు సంవత్సరాలనుండి పోరాడుచున్నవి కానీ వీరి యొక్క సమస్యలను అధికారులు గాని రాజకీయ నాయకులు గాని పట్టించుకోకపోవడం వీరి యొక్క దురదృష్టకరం జనచైతన్య కాలనీ వారు మళ్లించిన డ్రైనేజ్ వాటర్ లీకేజ్ వలన ప్రజయ్ షెల్టర్స్ అపార్ట్మెంట్ వారు వాడుకునే మంచినీటి ట్యాంక్ పక్కనే ఉండడం తో కలుషితమైన నీరు మంచినీటిలో కలవడం జరుగుతుంది ఇలాంటి ఘటన నుండి సురక్షితంగా ప్రజలని కాపాడాలని అసోసియేషన్ వారు వెల్లడించారు దీనికి కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు మీడియాని ఆశ్రయించినారు.

## అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రామగుండం

### ఎన్ టి పి సి లో రెండు కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) అభివృద్ధి పథంలో రామగుండం



ముందుకు దూసుకుపోతున్నదని ఎం ఎల్ ఏ ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ అన్నారు. రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఎన్ టి పి సి హెలీప్యాడ్ ట్యాంక్ నుండి నర్రశాల పల్లి ప్రభుత్వ పాఠశాల వరకు సి సి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శుక్రవారం శంఖుస్థాపన చేశారు . ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో రామగుండంలో అన్ని డివిజన్ లలో రోడ్లు, కాలువల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. రామగుండంలో మూత పడిన జెన్ కో పవర్ హౌస్ స్థానంలో 55 వేల కోట్ల విలువైన విద్యుత్ ప్రాజెక్టు సాధించామని అన్నారు.రామగుండానికి పునర్ వైభవం తెచ్చే విధంగా నవ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. పెద్దపల్లి ఎం పి గడ్డం వంశీ కృష్ణ



మాట్లాడుతూ రామగుండం లో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయని అన్నారు. కాకా వెంకట స్వామి కృషితో సింగరేణి కార్మికులకు ఫించను మంజూరయినప్పటికీ నాటి నుండి నేటి వరకు పెరగలేదని దృష్టికి వచ్చిన వెంటనే పార్లమెంట్ లో ప్రస్తావించి ఫించను మొత్తం పెరగడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్, ఇ ఇ రామన్, తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, కొలిపాక సుజాత పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 50 లక్షలతో ప్రశాంత్ నగర్ లో సిసి రోడ్ ప్రారంభం చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

### అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం.

### కాంగ్రెస్ పార్టీ ఐదవ డివిజన్ అధ్యక్షులు ఉప్పరపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): ఎన్టిపిసి ఐదవ



డివిజన్ ప్రశాంత్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కౌన్సిలర్లు మరియు నాయకులతో కలిసి ప్రారంభోత్సవం చేసిన గౌరవ రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ 50 లక్షల రూపాయల తో 16 ఫీట్ల వెడల్పుతో ప్రశాంత్ నగర్ హైవే నుండి రోడ్డు చెరువు కట్ట వరకు టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో సి.సి రోడ్లు నాయకులతో కలిసి ప్రారంభం చేసిన రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు పలు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో....

### 'బుర్ర శ్రీనివాస్ గౌడ్ నుండి అవార్డ్స్ అందుకున్న ఆంధ్ర రాష్ట్ర బీరప్ప మ్యారేజ్ బ్యూరో నారాయణస్వామి



హైదరాబాద్, శుభోదయం న్యూస్: తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, హైదరాబాద్ సిటీలోని బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆఫీస్ లోనే, ఆంధ్ర రాష్ట్ర రాయలసీమ ఏరియా అనంతపురం జిల్లా గుత్తి పట్టణం బీరప్ప మ్యారేజ్ బ్యూరో, బి, నారాయణస్వామి కు, బుర్ర శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదగా అవార్డు అందించారు,, బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 4 సంవత్సరాలుగా అవార్డుల ఫంక్షన్ ఏర్పాట్లతో మ్యారేజ్ బ్యూరో వారికి అందించడం జరుగుతున్నది, ఎవరైతే మ్యారేజ్ బ్యూరోగా కష్టపడుతూ సేవలందిస్తున్న వారికి ప్రతిభావంతులైన మ్యారేజ్ బ్యూరోలకు అరుదైన గౌరవంతో నంది అవార్డ్స్, రత్న అవార్డ్స్, ఉత్తమ సేవారత్న అవార్డ్స్, శ్రమశక్తి అవార్డ్స్ ఈ అవార్డుల కార్యక్రమం ప్రతి సంవత్సరం ఉగాది పురస్కరించుకొని జరుగుతున్నది హైదరాబాద్ సిటీలోనే రవీంద్ర భారతి ఆడిటోరియంలో నందు అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయి,, అలాగే అనంతపురం జిల్లా బీరప్ప మ్యారేజ్ బ్యూరో నారాయణ మాట్లాడుతూ రవీంద్ర భారతి ఆడిటోరియంలోని ఈ సంవత్సరం మ్యారేజ్ బ్యూరోస్ భారీగా హాజరు కావడంతో రవీంద్ర భారతి ఆడిటోరియం హౌస్ ఫుల్ కావడంతో కొంత మంది నిరాశతో వెనుతిరిగి వెళ్లారు,, అలాంటి వారికి ప్రత్యేకంగా తిరిగి ఫోన్స్ ద్వారా మెసేజ్ పెట్టి మరి అందించడం జరిగింది, బుర్ర శ్రీనివాస్ గౌడ్ మనసు చాలా గొప్పది మ్యారేజ్ బ్యూరోలుగా చేస్తున్న వారు ఏ విషయంలో అయినా బాధ పడితే సహించలేని మనసు ఆయనది, ప్రతి మీడియేటర్స్ బాగుండాలనే మొట్టమొదటిగా కోరుకునే వ్యక్తి గుణము ఆయనదే అన్నారు.

## సంపాదకీయం

# ఇరాన్ అణు శాస్త్రవేత్తలను మట్టుపెట్టిన ఇజ్రాయెల్.. దెబ్బతీసిన ఆపరేషన్ నార్నియా..!

ఇజ్రాయెల్ గత వారం ఇరాన్‌పై ' ఆపరేషన్ రైజింగ్ లయన్'ను ప్రారంభించింది . ఇజ్రాయెల్ చేసిన ఈ దాడి చాలా ప్రమాదకరమైనది. ఇజ్రాయెల్ చేసిన ఈ దాడిలో ఇరానియన్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ కు చెందిన అనేక మంది సీనియర్ అధికారులు, ఇరాన్ అణు కార్యక్రమంలో పాల్గొన్న కీలక శాస్త్రవేత్తలు మరణించారు.

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఇరాన్ అణు శాస్త్రవేత్తలను నిర్మూలించడానికి చేసిన ఈ ఆపరేషన్‌ను ఇజ్రాయెల్‌లో 'నార్నియా' అనే పేరు పెట్టింది. ఈ కోడ్‌నేమ్ నవ్వుల విషయంగా కనిపిస్తుంది. ఒక ఫాంటసీ ఫిల్మ్‌ను రూపొందించే ప్రణాళికలాగా అనిపిస్తుంది. కానీ ఇజ్రాయెల్ నిఘా సంస్థలు, వైమానిక దళం దీనిని భయంకరమైన ఖచ్చితమైన ఆపరేషన్‌గా చేశాయి. ఈ ఆపరేషన్‌లో ఇజ్రాయెల్ ఇరానియన్ అణు కార్యక్రమం వెన్నెముకను విచ్ఛిన్నం చేసింది.

ఇజ్రాయెల్ నిఘా అధికారులు ఇరాన్ అణు శాస్త్రవేత్తలను చంపడానికి ఈ మొత్తం ఆపరేషన్‌ను నాలుగు భాగాలుగా విభజించారు. అత్యంత సైనిక పరిజ్ఞానం ఉన్న వారు లేకుండా ఇరాన్ అణు కార్యక్రమం పూర్తిగా నిలిచిపోయే శాస్త్రవేత్తలను హిట్ లిస్ట్‌లో అగ్రస్థానంలో ఉంచారు. దీని తరువాత, చంపిన శాస్త్రవేత్తలను భర్తీ చేయగల శాస్త్రవేత్తల జాబితాను తయారు చేశారు. సంవత్సరాల తరబడి సాంకేతిక నిఘా, సైబర్ ట్రాకింగ్, మొసాద్ సంవత్సరాల కృషి ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ శాస్త్రవేత్తలను గుర్తించారు. తరువాత కమాండ్ సెంటర్‌ను, ఆపై ఇరాన్ సైనిక అధికారులను చంపడానికి ఒక జాబితాను సిద్ధం చేశారు. ఇరాన్ ఇంటర్నేషనల్ ప్రకారం, ఇజ్రాయెల్ మరో ఇరాన్ అణు శాస్త్రవేత్తను చంపింది. టెహ్రాన్‌లోని గిషా ప్రాంతంలోని బాసిజ్ పారామిలిటరీ స్థావరంపై క్షిపణి దాడిలో ఇజ్రాయెల్ 10వ అణు శాస్త్రవేత్తను చంపింది. అతని పేరు ఇంకా వెల్లడించలేదు.

ఆపరేషన్ నార్నియా.. ఇరాన్ అణు శాస్త్రవేత్తలను అంతమొందించడానికి ఇజ్రాయెల్ రక్షణ శాఖ, ఇంటెలిజెన్స్ సంస్థ మొస్సాద్ చేపట్టిన రహస్య ఆపరేషన్. ఇరాన్‌లోని అణు శాస్త్రవేత్తలను నార్నియా అని ఇజ్రాయెల్ పిలిచేది. ఆపరేషన్ నార్నియాకు నాంది 2012లో పడింది దీని అమలు మాత్రం 2022 చివరలో ప్రారంభించింది ఇజ్రాయెల్. ఆపరేషన్ నార్నియా అమలుకు ఇజ్రాయెల్ రక్షణ విభాగం, ఇంటెలిజెన్స్ విభాగం మొస్సాద్ రంగంలోకి దిగాయి. ఇరాన్ అణు శాస్త్రవేత్తలను ఏ,బీ,సీ,డీ నాలుగు గ్రూపులుగా విభజించింది ఇజ్రాయెల్. ఈ ఏడాది జూన్ 13న ఆపరేషన్ రైజింగ్ లయన్ పేర 9మంది ఇరాన్ అణు శాస్త్రవేత్తలను హతం చేసింది. వీరంతా ఏ గ్రూపులోని శాస్త్రవేత్తలని ప్రకటించింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని నెతాన్యాహు కూడా ధ్రువీకరించారు. ఈ హిట్ లిస్ట్‌లో అగ్రస్థానంలో ఇరాన్ అణు శాస్త్రవేత్త మోసెన్ ఫక్రిజాదేహ్ కింద పనిచేసిన శాస్త్రవేత్తలు ఉన్నారు. ఆయనను కూడా 2020లో ఇజ్రాయెల్ చంపినట్లు ఆరోపణలు ఉన్నాయి. అబ్బాసి, టెహ్రాన్చి, మినుషర్ వంటి పేర్లు ఇరాన్ అణు కార్యక్రమానికి చాలా ముఖ్యమైన శాస్త్రవేత్తలు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని విజయపథంలోకి తీసుకెళ్లిన ఇరాన్ అగ్రశ్రేణి అణు శాస్త్రవేత్తలు వీరు.

**ఇజ్రాయెల్ చంపిన ఇరాన్ అణు శాస్త్రవేత్తల పేర్లు:-**

**ఫెరేడూన్ అబ్బాసి, అణు ఇంజనీరింగ్ నిపుణులు.**

**మొహమ్మద్ మహదీ టెహ్రాన్చి, భౌతిక శాస్త్ర నిపుణులు**

**అక్బర్ మత్లాలి జాదే, రసాయన ఇంజనీరింగ్ నిపుణులు**

**సయీద్ బెరాజీ, మెటీరియల్స్ ఇంజనీరింగ్ నిపుణులు**

**అమీర్ హసన్ ఫకాహి, భౌతిక శాస్త్ర నిపుణులు**

**అబ్ద్ అల్-హమీద్ మినుషెహర్, అణు రియాక్టర్ భౌతిక శాస్త్ర నిపుణులు**

**మన్సూర్ అస్గారి, భౌతిక శాస్త్ర నిపుణులు**

**అహ్మద్ రెజా దవ్లాపర్కి దర్యానీ, అణు ఇంజనీరింగ్ నిపుణులు**

**అలీ బఖాయీ కత్రేమి, మెకానికల్ ఇంజనీరింగ్ నిపుణులు**

**తాజాగా మరో అణు శాస్త్రవేత్త హత్య, పేరు తెలియదు.**

జెరూసలేం పోస్ట్ కథనం ప్రకారం, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ సీనియర్ అధికారి ఒకరు ఆపరేషన్ ప్రణాళిక గురించి సమాచారం ఇచ్చారు. "మిలిటరీ ఇంటెలిజెన్స్, వైమానిక దళానికి చెందిన 20 మందిని యూనిట్ 8200లో ఆపరేషన్‌కు సిద్ధంగా ఉంచారు ఇజ్రాయెల్ రక్షణ అధికారులు. వీరిని బృందాలుగా విభజించి ఇరాన్ అణుశాస్త్రవేత్తలను చంపటమే వారి లక్ష్యంగా నిర్ణయించారు. జనవరి నాటికి, ఇజ్రాయెల్‌కు ఎటువంటి ప్రణాళిక లేదు. దీంతో ఒత్తిడి నిరంతరం పెరుగుతూ వచ్చింది. జనవరి 2025లో ఇరాన్ ముప్పునకు సాంప్రదాయ పరిష్కారం లేదని ఇజ్రాయెల్ నాయకత్వానికి స్పష్టమైంది. దీంతో ఒక "టార్గెట్ బ్యాంక్" సిద్ధం చేసింది. ఇజ్రాయెల్ టార్గెట్ బ్యాంకులో, ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, కమాండ్ సెంటర్లు, సైబర్ స్థావరాలు, అణు శాస్త్రవేత్తల జాబితాను దశలవారీగా తయారు చేశారు.

యూనిట్ 8200 అనేది ఇజ్రాయెల్ అత్యంత ప్రసిద్ధ సైబర్, ఇంటెలిజెన్స్ యూనిట్. ఇది ఈ ఆపరేషన్‌లో చాలా ముఖ్యమైన పాత్ర పోషించింది. ప్రతి లక్ష్యానికి ఒక ప్రత్యేక ఆపరేషన్ సెల్ ఏర్పడింది. దీనిలో ఒక బృందం పని చేస్తున్న శాస్త్రవేత్తలను ట్రాక్ చేయడం, ఒకరి పని వాయు రక్షణను నాశనం చేయడం, ఒకరి బాధ్యత ఇరానియన్ కమ్యూనికేషన్‌ను నిరోధించడం, మరొకరి పని %ఱూా%ని జామ్ చేయడం. దీంతో పాటు, ఇజ్రాయెల్ మానసిక యుద్ధాన్ని కూడా దానిలో భాగంగా చేసుకుంది. ఇజ్రాయెల్ పర్షియన్ భాషలో ట్వీట్ చేసి ఇరాన్ ప్రజలను నేరుగా మొస్సాద్‌ను సంప్రదించమని కోరింది. ఇది ఇరాన్‌లో సంచలనం సృష్టించింది. దీని కింద, అలాంటి కొన్ని సందేశాలు ప్రసారం చేశారు. ఇరాన్ పాలనలోని చాలా మంది అధికారులు ఇరాన్‌ను గాజా లేదా లెబనాన్ లాగా చేయవద్దని ఇజ్రాయెల్‌ను కోరుతున్నారని ఇందులో పేర్కొన్నారు. ఈ సందేశంలో, వెబ్‌సైట్‌కు లింక్, మొస్సాద్‌ను సంప్రదించడానికి %ఙూచీ%ని ఉపయోగించాలనే సూచన కూడా ఇవ్వడం జరిగింది. ఇజ్రాయిల్ దాడుల్లో హతమైన ఇరాన్ అణుశాస్త్రవేత్తలంతా అణ్వాయుధాలు అభివృద్ధి చేయడంలో నిపుణులే. వీరంతా ఇరాన్ ఆణుకార్యక్రమానికి పితగా పేరుపొందిన మోహసిన్ ఫక్రిజాదే అనుచరులే. మిగిలిన మూడు గ్రూపుల్లోని శాస్త్రవేత్తలను అంతం చేయడమే లక్ష్యంగా నార్నియా మిషన్ కొనసాగుతుందని ఇజ్రాయెల్ రక్షణ శాఖ చెపుతోంది.

# ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ముస్లిం దేశాలన్నీ ఏకం కాలేవా?

ఇస్లామిక్ ప్రపంచ నాయకత్వం కోసం సౌదీ అరేబియా, తుర్కియే మధ్య పోటీ ఉంది. 1974 ఫిబ్రవరిలో ఇస్లామిక్ దేశాలకు చెందిన సంస్థ ఇస్లామిక్ సహకార సమాఖ్య (ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కంట్రీస్ - ఓఐసీ) రెండో సదస్సు పాకిస్తాన్‌లోని లాహోర్‌లో జరిగింది. అప్పటి సౌదీ అరేబియా రాజు ఫైసల్ బిన్ అబ్దుల్- అజీజ్ అల్ సౌద్ ఆ సదస్సుకు హాజరయ్యారు.

నాటి పాకిస్తాన్ ప్రధానమంత్రి జుల్ఫీకర్ అలీ భుట్టో ఆ సదస్సులో ప్రసంగిస్తూ, "మాది పేద దేశం. వనరులు పరిమితంగా ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థలను నిర్మించడానికి మా వద్ద డబ్బులు లేవు. ఆర్థికంగా సాయం చేసే శక్తి మాకు లేదు. అయితే, ఇస్లాం కోసం ప్రతీ రక్తపు బొట్టును అర్పించేందుకు క్షణం కూడా ఆలోచించబోమని అల్లా సాక్షిగా హామీ ఇస్తున్నాను. ఇది కేవలం నోటి మాట కాదు. పాకిస్తాన్ ప్రజలు అల్లా సైనికులు. పాకిస్తాన్ సైనికులు కూడా అల్లా సైనికులే. భవిష్యత్‌లో ఎలాంటి సంఘర్షణ తలెత్తినా పాకిస్తాన్ సాయం అందిస్తుంది" అని చెప్పారు.

ఇస్లాం కోసం రక్తం చిందిస్తామని జుల్ఫీకర్ అలీ భుట్టో ప్రతిజ్ఞ చేస్తున్న సమయానికి ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం రాలేదు.

సద్దాం హుస్సేన్ ఇరాన్‌పై దాడి చేయలేదు.

ఈజిప్ట్, జోర్డాన్, యూఏఈ, బహ్రెయిన్, మొరాకో, సూడాన్ ఇజ్రాయెల్‌ను గుర్తించలేదు.

యెమెన్‌పై సౌదీ అరేబియా దాడి చేయలేదు.

ఖతార్‌పై సౌదీ, బహ్రెయిన్, ఈజిప్ట్, యూఏఈ దిగ్బంధం విధించలేదు. పాకిస్తాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోయింది. అయినప్పటికీ జుల్ఫీకర్ అలీ భుట్టో ఇస్లామిక్ దేశాల ఐక్యత గురించి ఆశతో ఉన్నారు. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ముస్లిం దేశాలన్నీ ఏకం కావాలని పాకిస్తాన్ మళ్లీ కోరుకుంటోంది. పాకిస్తాన్ అణుబాంబు తయారు చేసినప్పటికీ, పశ్చిమ దేశాలు అనేక ఇస్లామిక్ దేశాలలో తాము చెప్పినట్లు వినే ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నాయి. ఉదాహరణకు.. ఇరాక్, లిబియా, సిరియాల్లో పాశ్చాత్య దేశాలను వ్యతిరేకించే పాలకులు అధికారంలో లేరు. ఇరాన్‌లో కూడా అదే జరిగే పరిస్థితి కనిపిస్తోంది. అఫ్గానిస్తాన్‌పై అమెరికన్ సేనలు దాడి చేసినప్పుడు పాకిస్తాన్ కూడా వాషింగ్టన్‌కు అండగా నిలిచింది. ఇజ్రాయెల్‌ను గుర్తించిన మొదటి ముస్లిం-మెజారిటీ దేశం తుర్కియే.

ముస్లిం దేశాల మధ్య విభేధాలు





ఇజ్రాయెల్ జూన్ 12 నుంచి ఇరాన్‌పై దాడులు చేస్తోంది. అవి ఇప్పటికీ కొనసాగుతున్నాయి. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్ మీద దాడులు చేస్తోంది. ఈ రెండు దేశాల మధ్య ఘర్షణల ప్రభావం ఇప్పుడు పశ్చిమాసియా అంతటా కనిపిస్తోంది. అనేకమంది ఇది ఇస్లాంకు వ్యతిరేకంగా జరుగుతున్న యుద్ధంగా అభివర్ణిస్తున్నారు.

ముస్లిం దేశాలన్నీ ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఏకం కావాలని పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ గత వారం పాక్ నేషనల్ అసెంబ్లీలో పిలుపునిచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో, ముస్లిం దేశాలన్నీ ఏకం కాగలవా? అనే ప్రశ్న తలెత్తుతోంది. ఇక్కడ మరో ప్రశ్న ఏంటంటే, పాకిస్తాన్ పదే పదే ముస్లిం దేశాల ఐక్యత గురించి ఎందుకు మాట్లాడుతోంది?. ఇజ్రాయెల్ దాడులకు వ్యతిరేకంగా ఇస్లామిక్ దేశాలన్నీ ఐక్యంగా స్పందించాలని పాకిస్తాన్ కోరుకుంటోంది. అయితే, ప్రస్తుత పరిస్థితి ఏంటంటే ముస్లిం దేశాలు పరస్పర సంఘర్షణలు, విబేధాల మధ్య చిక్కుకుని ఉన్నాయి.

సౌదీ అరేబియా - ఇరాన్ మధ్య శత్రుత్వం ఇంకా ముగియలేదు.

సున్నీ - షియా నుంచి, సౌదీలో రాచరికం - ఇరాన్‌లో ఇస్లామిక్ రివల్యూషన్ వరకూ ఈ వైరం కొనసాగుతోంది. షియా మెజార్టీ ముస్లిం దేశం అజర్‌బైజాన్. అయినప్పటికీ, మరో షియా మెజార్టీ దేశం ఇరాన్‌తో దానికి విరోధం ఉంది. అలాగే, అజర్‌బైజాన్ ఇజ్రాయెల్‌కు సన్నిహిత దేశం. ఇరాక్‌పై అమెరికా దాడి చేసి, సద్దాం హుస్సేన్‌ను ఉరి తీసినప్పుడు అమెరికాకు ఇరాన్ వ్యతిరేకం కాదు. ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం కొనసాగుతున్న సమయంలోనే ఇజ్రాయెల్‌ను ఒక దేశంగా గుర్తించడంతో పాటు దానితో దౌత్య సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని ఈజిప్ట్ నిర్ణయించింది. 1994లో జోర్డాన్ కూడా ఇజ్రాయెల్‌ను గుర్తించింది. 2020లో యుఏఈ, బహ్రెయిన్, మొరాకో, సూడాన్ కూడా ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు ఏర్పరచుకున్నాయి.



ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీతో పాకిస్తాన్ ప్రధ్ఞానమంత్రి షాబాజ్ షరీఫ్

తుర్కియే ద్వంద్వ ప్రమాణాలు

ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు ఏర్పాటు చేసుకున్నందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బహ్రెయిన్‌లపై తుర్కియే విమర్శలు గుప్పించింది. ఆ విమర్శలు చేసే నాటికి తుర్కియేకు ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు ఉన్నాయి. తుర్కియే- ఇజ్రాయెల్ మధ్య దౌత్య బంధం 1949 నుంచే ఉంది. ఇజ్రాయెల్‌ను గుర్తించిన తొలి ముస్లిం మెజారిటీ దేశం తుర్కియే. 2005లో ఎర్డోవాన్ ఒక వ్యాపారవేత్తల బృందంతో రెండురోజుల పాటు ఇజ్రాయెల్‌లో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన నాటి ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి ఏరియల్ షారోన్‌తో భేటీ అయ్యారు. భేటీ అనంతరం "ఇరాన్ అణు కార్యక్రమం ఇజ్రాయెల్‌కే కాకుండా మొత్తం ప్రపంచానికే ముప్పు" అని అన్నారు. ఇలాంటి పరిస్థితుల దృష్ట్యా ముస్లిం దేశాలన్నీ తమ మధ్య గొడవల్ని మర్చిపోయి ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఏకం కాగలవా? అనే ప్రశ్న తలెత్తుతోంది. సౌదీ అరేబియాలో భారత మాజీ రాయబారి తల్మీజ్ అహ్మద్‌ను ఈ ప్రశ్న అడిగినప్పుడు ఆయన స్పందించారు. "ప్రస్తుతం పాకిస్తాన్‌పై విపరీతమైన ఒత్తిడి ఉంది. భారత్‌తో ఇటీవలి సంఘర్షణ వల్ల పాకిస్తాన్ చాలా నష్టపోయింది. అంతర్జాతీయ వ్యవహారాల్లో తన ప్రాధాన్యం తగ్గకుండా చూసుకునేందుకు పాకిస్తాన్ ఇలాంటి ప్రకటనలు చేస్తోంది. పాకిస్తాన్ తుర్కియే మధ్య బంధం బలపడింది. పాక్ ఇరాన్‌తోనూ సంబంధాల్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. గతంలో పాకిస్తాన్ అఫ్గానిస్తాన్‌కు అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ప్రచ్ఛన్న యుద్ధ కాలం నుంచి తుర్కియే, పాకిస్తాన్, ఇరాన్ మధ్య సన్నిహిత సంబంధాలున్నాయి. పాకిస్తాన్ మరోసారి ఆ బంధానికి ప్రాధాన్యం ఇస్తోందని" చెప్పారు. "ఐక్యరాజ్య సమితి తీర్మానాలనే పట్టించుకోవడం లేదు. అలాంటప్పుడు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కంట్రీస్‌కు కూడా పెద్దగా ప్రాధాన్యం లేదు. ఇరాన్, ఇజ్రాయెల్ సమస్య ముస్లింలకు సంబంధించినది కాదు. ఇది రెండు దేశాల వ్యవహారం. ఇది పురాతన వైరానికి సంబంధించినది. దీనికి ఇస్లామిక్ రంగు పులమడం అర్థరహితం" అని తల్మీజ్ అహ్మద్ అన్నారు. 2005 సెప్టెంబర్ 1న అప్పటి పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఖుర్షీద్ కసూరి ఇస్తాంబుల్‌లో అప్పటి ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి సిల్వాన్ షాలోమ్‌ను కలిశారు.

పాలస్తీనా.. ఇస్లామిక్ సమస్యా?

తల్మీజ్ అహ్మద్ మాట్లాడుతూ, "ప్రతి అరబ్ దేశంలో అమెరికా సైన్యం ఉంది. మొత్తం గల్ఫ్‌లో 70 వేల మంది అమెరికన్ సైనికులు ఉన్నారు. వారికి అక్కడ అదనపు ప్రాదేశిక హక్కులు ఉన్నాయి. అంటే, వాళ్లున్న దేశంలో చట్టాలు వారికి వర్తించవు. అమెరికాకు ఈ దేశాల్లో సైనిక స్థావరాలున్నాయి. వాటిని అమెరికానే నిర్వహిస్తుంది. ఈ విషయంలో ఏ అరబ్ దేశం కూడా అమెరికాను ఆపలేదు. అందుకే ఇజ్రాయెల్ డ్రోన్లు జోర్డాన్ మీదుగా వస్తాయి. ఈ డ్రోన్లను ఆపాల్సిన బాధ్యత జోర్డాన్‌ది. టెల్‌అవీవ్, తెహ్రాన్ మధ్య 2000 కిలోమీటర్లకుపైగా దూరం ఉంది. అయినప్పటికీ, డ్రోన్ ఫైట్ కొనసాగుతుంది" అని చెప్పారు. ఇరాన్‌ను ఇరాక్‌తో పోల్చకూడదని ఆయన అన్నారు. ఎందుకంటే, ఇరాక్ మీద అమెరికా యుద్ధం చేసిందని, ఇప్పుడు ఇరాన్ విషయంలో అమెరికా ఇంకా జోక్యం చేసుకోలేదని ఆయన గుర్తు చేశారు. "1967కి ముందు ఇజ్రాయెల్, పాలస్తీనా అరబ్బుల సమస్య మాత్రమే. అయితే 1967లో అరబ్- ఇజ్రాయెల్ యుద్ధంలో ఇజ్రాయెల్ గెలిచిన తర్వాత అది ఇజ్రాయెల్- పాలస్తీనా సమస్యగా మిగిలింది. దీన్ని పరిష్కరించగలవారు ఎవరైనా ఉన్నారంటే అది ఇజ్రాయెల్ పాలస్తీనా మాత్రమేనని" తల్మీజ్ అహ్మద్ వివవరించారు. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం వల్లనే పాకిస్తాన్‌కు ప్రాధాన్యం పెరిగిందని భావిస్తున్నారు. ఈ వ్యవహారంలో ఇరాన్‌కు పాకిస్తాన్ సాయం చేయకూడదని పశ్చిమ దేశాలు కోరుకుంటున్నాయి. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో పాకిస్తాన్ అమెరికా వైపు ఉంది. అదిప్పుడు ఇరాన్ వైపు వెళ్లడం అంత తేలిక కాదు. వైట్‌హౌస్‌లో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌కు అమెరికా అధ్యక్షుడు లంచ్ ఆఫర్ ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధంతో ముడిపడి ఉంది. ఈ లంచ్ వెనుక "ఇందులో రెండు అర్థాలు ఉండొచ్చు. ఇరాన్ మీద అమెరికా దాడికి దిగితే పాకిస్తాన్ ఎలా స్పందిస్తుందని తెలుసుకునేందుకు ట్రంప్ ప్రయత్నం చేసి ఉండవచ్చు లేదా ఇరాన్ అణు కార్యక్రమాన్ని ధ్వంసం చేయాలని ట్రంప్ ఇప్పటికే నిర్ణయించుకుని పాకిస్తాన్ సాయం కోరి ఉండవచ్చు" అని భారత మాజీ రాయబారి కేసీ సింగ్ 'ఎక్స్'లో రాశారు



ఇరాన్‌లో తాము కోరుకున్న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఇజ్రాయెల్, అమెరికా భావిస్తున్నాయి.

ఇస్లామిక్ దేశాల స్పందన అంతంతమాత్రమే..

'మేమిద్దరం ఒకటే అని మాటలు చెప్పడం వేరు, వాస్తవంలో అలా ఉండటం వేరు' అని దిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో అసోసియేట్ ప్రొఫెసర్ మొహమ్మద్ ముదస్సిర్ ఖమర్ చెప్పారు. "సౌదీ అరేబియా- ఇరాన్ మధ్య శత్రుత్వానికి కారణం సున్నీ- షియా కాదు. భౌగోళిక రాజకీయ కారణాలు చాలా ముఖ్యం. ఖతార్‌లో అమెరికాకు వైమానిక స్థావరం ఉంది. ఈ వైమానిక స్థావరాన్ని ఇజ్రాయెల్ వాడుకుంటే, దాన్ని ఎవరూ ఆపలేరు. ఖతార్ కూడా ఆపగలిగే పరిస్థితిలో లేదు. చైనా చొరవ తీసుకోవడంతో ఇరాన్, సౌదీ అరేబియా మధ్య దూరం కొంత తగ్గింది. అయితే, ఈ ప్రాంతంలో ఇరాన్ వల్ల ఏర్పడిన భయం మాత్రం తగ్గలేదు" అని ఆయన చెప్పారు. గల్ఫ్‌లోని ముస్లిం దేశాలు అమెరికాకు వ్యూహాత్మక భాగస్వాములు. వారు అమెరికాను విశ్వసిస్తారు కానీ, ఇరాన్‌ను కాదు. 1979 తర్వాత, 2025 నాటికి ఇరాన్ స్థానం చాలా బలహీన పడిందని స్పష్టంగా తెలుస్తోంది. అయినప్పటికీ, ఈ ప్రాంతంలో ఇప్పటికీ ఇరాన్ బలమైన శక్తిగా ఉంది. సౌదీ అరేబియా ఇప్పటికి కూడా నేరుగా ఇరాన్‌తో పోరాడలేకపోతోంది. 2003 మార్చిలో ఇరాక్‌పై అమెరికా దాడి చేసింది. ఈ దాడికి వ్యతిరేకంగా ఇరాన్ ఎలాంటి ప్రకటన చేయలేదు. సద్దాం హుస్సేన్‌ను ఇరాన్ దూరం పెట్టింది. ఆయన్ని అమెరికా ఉరి తీసినప్పుడు కూడా ఇరాన్ నిరసన వ్యక్తం చేయలేదు. "ఇరాన్ ఎప్పుడూ సద్దాం హుస్సేన్‌ను తమకు ముప్పుగానే భావించింది. అయితే, అతను ఇరాన్‌కు ముప్పుగా మారవచ్చని అమెరికా సద్దాంను ఉరి తీయలేదు. అమెరికాకు దాని కారణాలు దానికున్నాయి. ఇరాక్‌లోని షియాలకు ఇరాన్ ఎప్పుడూ మద్దతిస్తూ వస్తోంది. ప్రస్తుతం ఇరాన్ ఏకాకిగా మారింది. ఇరాన్ ఇప్పుడు నేరుగా అమెరికాతో తలపడే అవకాశాలు ఉన్నాయి. అదే జరిగితే.. ఈ యుద్ధం ఈ ప్రాంత భవిష్యత్‌ను నిర్దేశించే అవకాశం ఉంది" అని మొహమ్మద్ అన్నారు. "ఇస్లామిక్ దేశాల మధ్య విభేదాలు చాలా తీవ్రంగా ఉన్నాయి. ఆ దేశాలు తమ మధ్య విభేదాలను ఇప్పటి వరకు అధిగమించలేకపోయాయి. ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కంట్రీస్, అరబ్ లీగ్ వంటి సంస్థలు కేవలం పేరుకే పరిమితం అయ్యాయి" అని ముదస్సిర్ ఖమర్ చెప్పారు. 2003లో అమెరికా ఇరాక్ మీద దాడి చేసేందుకు సిద్ధమవుతున్న సమయంలో ఎర్డోవాన్ తుర్కియే ప్రధాన మంత్రి అయ్యారు. ఎర్డోవాన్‌కు సద్దాం హుస్సేన్‌తో సన్నిహిత సంబంధాలు లేవు. ఇరాక్ మీద దాడి కోసం అమెరికా తమ భూభాగం వాడుకునేందుకు అనుమతించాలని ఆయన నిర్ణయించుకున్నారు. అయితే, ఎర్డోవాన్ ఉద్దేశం నెరవేరలేదు. ఆయన ప్రతిపాదనను తుర్కియే పార్లమెంట్ ఓడించింది. ఎర్డోవాన్ పార్టీకి పార్లమెంట్‌లో మూడింట రెండొంతుల మెజార్టీ ఉన్నప్పుడు ఇది జరిగింది. తుర్కియే పార్లమెంట్ నిర్ణయంపై నాటి బుష్ ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్లమెంట్ అంగీకరించకున్నప్పటికీ అమెరికా తమ వైమానిక ప్రాంతాన్ని వాడుకునేందుకు ఎర్డోవాన్ అనుమతి ఇచ్చారు. ఒక వైపు ముస్లింల ఆత్మగౌరవం, ప్రయోజనాల గురించి ఉపన్యాసాలిచ్చే ఎర్డోవాన్ మరోవైపు ఇరాక్‌పై అమెరికా దాడిని సమర్థించారు.

ఈ రెండు విషయాలు పరస్పరం విరుద్ధమైనవి.



సిరియా కొత్త నాయకుడు అహ్మద్ అల్-షారాతో తుర్కియే అధ్యక్షుడు ఎర్డోవాన్

ఇరాన్ ఓడిపోతే ఏమవుతుంది?

ప్రస్తుతానికి వస్తే, కొన్ని నెలల క్రితం సిరియాలో ఇరాన్ అనుకూల ప్రభుత్వాన్ని తుర్కియే సాయంతో కూల్చివేశారు. ఒక విధంగా చెప్పాలంటే సిరియాలో తుర్కియే చేతిలో ఇరాన్ ఓడిపోయింది. ఎక్స్‌లో ఒక పోస్టులో ఎర్డోవాన్ ఇజ్రాయెల్ గురించి ఇలా రాశారు. "పశ్చిమ దేశాల మద్దతుతో ఇజ్రాయెల్ ఇరాన్ మీద దాడి చేసింది. ఇజ్రాయెల్ గాజా మీద దాడి చేసింది. ఈ ప్రాంతంలో ప్రతీ దేశాన్ని భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఇజ్రాయెల్ ఏం చేస్తుందో ఆ దేశానికైనా తెలుస్తుందా?" అని అందులో రాశారు. "భవిష్యత్తులో అది తన తప్పును గ్రహించే అవకాశం ఉంది. అయితే, అప్పటికి చాలా ఆలస్యం అవుతుందేమోనని భయపడుతున్నాం. పురాతన కాలంలో ఏ దేశానికీ సొంత సరిహద్దులు లేదా పరిపాలన లేదని ఇజ్రాయెల్ గుర్తుంచుకోవాలి. పాలస్తీనా ప్రజలపై, వారి భూభాగంపై ఇజ్రాయెల్ దాడి కేవలం కొన్ని లక్షల మందికి మాత్రమే పరిమితం కాదు. ఇప్పుడు ఇజ్రాయెల్ ఇరాన్‌పై, ఆ దేశ ప్రజలపై దాడి చేసింది. ఈ దాడి ఇరాన్‌కు మాత్రమే ఆందోళన కలిగించే విషయం కాదు. అది తుర్కియే దాకా వస్తే, దాని తీవ్రత మరింత పెరుగుతుంది" అని ఎర్డోవాన్ ఎక్స్‌లో పోస్ట్ చేసిన సందేశంలో పేర్కొన్నారు.

"వాస్తవాలను అర్థం చేసుకోకుండా తీసుకునే ప్రతి నిర్ణయం ఈ ప్రాంత భవిష్యత్తుకు వినాశకరమైనది కావొచ్చు. ఇజ్రాయెల్ ఎంత క్రూరంగా వ్యవహరిస్తే, ఈ ప్రాంతంలో అంత ఎక్కువ రక్తం చిందుతుంది. ఈ దారుణాలకు అది ఏదో ఒకరోజు తీవ్రంగా పశ్చాత్తాపపడుతుంది" అని ఎర్డోవాన్ రాశారు. పశ్చిమాసియా ప్రయోజనాల విషయంలో తుర్కియే, ఇరాన్ చాలాకాలంగా సంఘర్షణ పడుతున్నాయి. అలాగే, గల్ఫ్‌లోని ఇతర ఇస్లామిక్ దేశాల మధ్య వైరుధ్యాలు తీవ్రం అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో, మతం ఆధారంగా ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇస్లామిక్ దేశాలను ఏకతాటిపైకి తీసుకురావడం.. అది కూడా ఇజ్రాయెల్‌కు అమెరికా అండ ఉన్నప్పుడు అలాంటి ప్రక్రియ చేపట్టడం దాదాపు అసాధ్యం.

ఈ యుద్ధంలో ఇరాన్ ఓడిపోతే ఏమవుతుంది?

"ఈ యుద్ధంలో ఇరాన్ ఓడిపోతే పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ ప్రభావం మరింత పెరుగుతుంది. సిరియా నుంచి బషర్ అల్ అసద్‌ను ఇప్పటికే బహిష్కరించారు. ఇరాన్ మద్దతిస్తున్న సాయుధ గ్రూపులు బలహీన పడ్డాయి. గాజా శిథిలాల దిబ్బగా మారింది. వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయెల్ ఏది కావాలనుకుంటే అది చేస్తుంది. ఇరాన్ బలహీనపడితే పశ్చిమాసియాలో రష్యా ప్రభావం కూడా తగ్గుతుంది. చైనా చమురు అవసరాల కోసం గల్ఫ్‌లోని అమెరికా మిత్ర దేశాలపై ఆధారపడాల్సి వస్తుంది" అని ది హిందూ పత్రికలో ఇంటర్నేషనల్ ఎడిటర్ స్టాన్లీ జానీ రాశారు.



## సిలబస్‌లో 'గవర్నర్ పాత్ర, రాజ్యాంగ పరిమితులు' : కేరళ ప్రభుత్వం



తిరువనంతపురం : గవర్నర్ పాత్ర, అధికారాలు మరియు రాజ్యాంగ పరిమితుల గురించి ఉన్నత మాధ్యమిక తరగతుల సిలబస్‌లో చేర్చనున్నట్లు కేరళ విద్యాశాఖ ప్రకటించింది. ముఖ్యంగా రాష్ట్ర గవర్నర్ అధికారిక పాత్ర మరియు నిర్దేశించిన రాజ్యాంగ పరిమితులు సహా దేశ సమాఖ్య రాజకీయాల గురించి తెలియజేసే ప్రజాస్వామ్య మరియు రాజ్యాంగ ప్రక్రియల గురించి విద్యార్థులు తెలుసుకోవడం సామాజికంగా అత్యవసరమని విద్యామంత్రి వి.శివన్‌కుట్టి శుక్రవారం మీడియాకి తెలిపారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ముఖ్యమంత్రి, మంత్రి మండలి మరియు అసెంబ్లీ, ప్రజల పట్ల వారి సమిష్టి బాధ్యతల గురించి యువత తెలుసుకోవాల్సివుందని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యక్రమాల్లో భారతమాతగా పేర్కొంటూ ప్రదర్శించే సింహంపై కాషాయ జెండాతో ఉన్న మహిళ చిత్రానిన అధికారిక కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ప్రదర్శించడాన్ని నిరసిస్తూ కేరళ విద్యాశాఖ మంత్రి వి.శివన్‌కుట్టి వాకౌట్ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర నిధులతో నడిచే యూనివర్శిటీల నిర్వహణలో ఛాన్సలర్‌గా జోక్యం చేసుకోవడం, అసెంబ్లీ తీర్మానించిన బిల్లుల ఆమోదానికి నిరాకరించడం మరియు రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేయడం ద్వారా కీలక బిల్లులను ఆలస్యం చేయడం, రాష్ట్ర కార్యక్రమాల్లో రాజకీయ పార్టీల చిహ్నాలను ప్రదర్శించడాన్ని కేరళ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఆర్‌ఎస్‌ఎస్ సందేశాలకు కేంద్ర ప్రభుత్వం రాజ్‌భవన్‌ను వేదికలా మార్చిందని మండిపడింది.

## బోధనేతర సిబ్బందికి ఆర్థిక సహాయాన్ని నిలిపివేయాలన్న కోల్‌కతా హైకోర్టు




కోల్‌కతా : ఉద్యోగాలు కోల్పోయిన బోధనేతర సిబ్బందికి ఆర్థిక సహాయం అందించేందుకు పశ్చిమబెంగాల్ ప్రభుత్వ పథకాన్ని అమలు చేయకుండా కోల్‌కతా హైకోర్టు శుక్రవారం అడ్డుకుంది. బోధనేతర సిబ్బందికి ఆర్థికసాయం అందించే పథకాన్ని సెప్టెంబర్ 26 వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు , ఏది ముందుగా వస్తే అప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టకుండా నిలిపివేస్తూ జస్టిస్ అమృత సిన్హా తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేశారు. నాలుగువారాల్లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని, ఆ తర్వాత 15 రోజుల్లోగా పిటిషనర్లు సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం స్కూల్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన 2016లో ఎంపికప్రక్రియ ద్వారా నియమించబడిన గ్రూప్ సి మరియు గ్రూప్ డి కేటగిరీల్లోని బోధనేతర సిబ్బందికి కోర్టు ఆదేశాలకు లోబడి తాత్కాలిక ప్రాతిపదికన మానవతా దృక్పథంతో పరిమిత జీవనోపాధి, మద్దతు మరియు సామాజిక భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రవేశపెట్టింది. గ్రూప్ సి, గ్రూప్ డి ఉద్యోగులకు ఒక్కొక్కరికి వరుసగా రూ.25,000, రూ.20,000 చొప్పున బెంగాల్ ప్రభుత్వం చెల్లించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై జూన్ 9న కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఆ పథకాన్ని నిలిపివేయాలంటూ నేడు కోల్‌కతా హైకోర్టు తీర్పునిచ్చింది. పశ్చిమ బెంగాల్‌లో 2016లో ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది నియామకాల ప్రక్రియలో భారీ ఎత్తున అక్రమాలు చోటుచేసుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో దాదాపు 24 వేల టీచర్ల, నాన్ టీచింగ్ నియామకాలను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ నియామకాల కోసం నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో అక్రమాలు జరిగాయంటూ కొల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది.

## డిఎన్‌ఎ పరీక్షల్లో 220 మందిని గుర్తించాం



అహ్మదాబాద్ : అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ఇప్పటివరకు డిఎన్‌ఎ పరీక్షల్లో 220 మంది బాధితులను గుర్తించామని, 202 మంది మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించామని గుజరాత్ ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఎనిమిది రోజుల క్రితం గుజరాత్‌లోని అహ్మదాబాద్ విమానాశ్రయంలో ఎయిరిండియా విమానం ప్రభుత్వ మెడికల్ కాలేజీపై కూలిపోయిన సంగతి తెలిసిందే. ఇప్పటివరకు 220 డిఎన్‌ఎ నమూనాలను గుర్తించారని, బాధితుల బంధువులను సంప్రదించారని రాష్ట్ర ఆరోగ్య మంత్రి రుషికేష్ పటేల్ తెలిపారు. 202మంది మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించారని, మిగిలిన వారి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. 202మందిలో 160 మంది భారతీయులు ఉన్నారని, వారిలో 151 మంది ప్రయాణికులు కాగా, తొమ్మిది మంది స్థానికులని అన్నారు. వీరిలో ఏడుగురు పోర్చుగీస్ వారని, 34మంది బ్రిటన్ వాసులని, ఒకరు కెనడియన్ ఉన్నట్లు తెలిపారు. 15 మృతదేహాలను విమానంలో తరలించగా, 187 మృతదేహాలను రోడ్డుమార్గం ద్వారా పంపినట్లు రుషికేష్ వెల్లడించారు. అయితే ఇప్పటివరకు బిజెపి నేతృత్వంలోని గుజరాత్ ప్రభుత్వం మృతుల సంఖ్యను అధికారికంగా ధ్రువీకరించలేదు. ప్రయాణికులు మరియు కాలేజీ విద్యార్థులు సహా 250 మంది బాధితుల నుండి డిఎన్‌ఎ నమూనాలను పరీక్ష కోసం సేకరించినట్లు గతంలో అధికారులు ప్రకటించారు.

## పవన్ కళ్యాణ్ ఎక్కడైనా కనిపించారా? : శ్యామల




**అమరావతి,:** వైసీపీ అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేశారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏవేవో మాట్లాడిన పవన్ కళ్యాణ్.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కనబడటం లేదని విమర్శించారు. ఈరోజు శ్రీ సత్యసాయి జిల్లాలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో 'డిప్యూటీ సీఎం' పవన్ కళ్యాణ్ ఎక్కడైనా కనిపించారా? అంటూ శ్యామల ప్లకార్డ్ ప్రదర్శించారు. పవన్ కళ్యాణ్ పై మాత్రమే కాదు.. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణపై కూడా యాంకర్ శ్యామల హాట్ కామెంట్స్ చేశారు. 'రాష్ట్రంలో కూటమి నాయకుల గెలుపు కానే కాదు.. అంతా మాయ. హిందూపూర్‌లో ఓ పోలింగ్‌లో వైసీపీకి ఒక్క ఓటు వచ్చిందంటే.. నందమూరి బాలకృష్ణ గెలుపు ఏ విధంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. బాలకృష్ణది అసలు గెలుపు కానే కాదు. మూడుసార్లు ఎమ్మెల్యేగా బాలకృష్ణ గెలిచినా.. హిందూపూర్‌లో అభివృద్ధి శూన్యం. హిందూపూర్‌లో డిగ్రీ కళాశాల లేని పరిస్థితి ఉంది. కేవలం అది బోర్డుకే పరిమితమైంది. బాలకృష్ణ సినిమా షూటింగ్‌లో బిజీ, ఆరు నెలలకు ఒకసారి హిందూపూర్ వస్తారు. అందుకే ఇక్కడ అభివృద్ధి జరగలేదు అని' ఆమె కామెంట్ చేశారు.

# ఇదెక్కడి దౌత్యనీతి?!



కాల్పుల విరమణ ప్రకటించటానికి కొన్ని గంటల ముందు ట్రంప్ ఆ సంగతి వెల్లడించటమైతే వాస్తవం. ప్రకటించటంలో రెండు దేశాలూ కొంత వ్యవధి తీసుకోవటాన్ని ఆసరా చేసుకున్న ట్రంప్ దాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. తాజాగా బుధవారం మరోసారి ఆ పనే చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 35 నిమిషాలసేపు ఆయనతో ఫోన్‌లో సంభాషించారు. 'కాల్పుల విరమణ ప్రతిపాదన ఏ దశలోనూ మీ నుంచి రాలేదు. అలాగే వాణిజ్య ఒప్పందం గురించి ఇంతవరకూ మీ దేశంతో చర్చించలేదు' అని వివరణనిచ్చారు. అక్కడితో అయిందనుకుంటే...

దేన్నయినా ఒకటికి పదిసార్లు చెబితే అది నిజమై కూర్చుంటుందని, ప్రపంచం దాన్ని మాత్రమే విశ్వసిస్తుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టిగా నమ్ముతున్నట్టున్నారు. పాకిస్తాన్ ఉగ్ర ఎత్తుగడను తిప్పికొట్టడానికి మన దేశం 'ఆపరేషన్ సిందూర్'తో అక్కడి ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడులు నిర్వహించింది. దానికి ప్రతిగా భారత్‌పై పాక్ సైన్యం చేసిన దాడుల్ని తిప్పి కొట్టడంతోపాటు పాకిస్తాన్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది. గత నెల 6న మొదలై 9వరకూ సాగిన ఈ ఘర్షణలు... ఇరుపక్షాలూ 11న కాల్పుల విరమణ ప్రకటించటంతో ముగిశాయి. కానీ ట్రంప్ వేరే పనిలేనట్టు ఆనాటి నుంచీ 'కాల్పుల విరమణ' తన ఘనతేనంటూ చెప్పుకు తిరుగుతున్నారు. అక్కడితో ఆగలేదు. సంధి కుదుర్చుకోనట్టయితే వాణిజ్య ఒప్పందం ఉండబోదని భారత్‌ను హెచ్చరించాకే ఇది సాధ్యమైందని చెబుతున్నారు. మన దేశం దాన్ని ఖండించినప్పుడు 'అవును... నిజమే. వారిద్దరూ మాట్లాడుకొని సంధి కుదుర్చుకున్నారు. ఇందులో మాపాత్ర లేద'ని నాలుక మడతేస్తుంటారు. మళ్లీ నాలుగు రోజులు గడిచేసరికల్లా పాత పాటే అందుకుంటారు. భారత్, పాకిస్తాన్‌లు

మరికొన్ని గంటలు గడిచాక మరోసారి ట్రంప్ పాత పాటే వినిపించారు. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న భీకర యుద్ధాన్ని ఆపటానికి ప్రయత్నించి ఆయన అభాసుపాలయ్యారు. అక్కడ యథావిధిగా పోరు సాగుతోంది. గాజాలో ఇప్పటికి 56,000 మంది పౌరుల్ని ఊచకోత కోసిన ఇజ్రాయెల్‌పై చర్యకు అడ్డుపడటమే కాదు... వారంరోజుల క్రితం దాన్ని ఉసిగొల్పి ఇరాన్‌పై దాడులు చేయించారు. ప్రతి దాడులు చేస్తున్న ఇరాన్‌ను బెదిరిస్తున్నారు. పైగా ఆ దేశంపై సైనిక దాడికి పథక రచన చేస్తున్నారు. పశ్చిమాసియా ఊబిలోకి దేశాన్ని దించవద్దంటూ స్వదేశంలో, స్వపక్షంలో అనేకులు హెచ్చరిస్తున్నా ట్రంప్‌కు పట్టడం లేదు. ఇలాంటి వ్యక్తి భారత్, పాకిస్తాన్‌ల మధ్య సంధి కుదిర్చానని ఎలా చెప్పుకుంటారో అనూహ్యం. కశ్మీర్ సమస్యపై గానీ, భారత్-పాక్‌ల మధ్య ఉన్న ఇతరేతర సమస్యలపై గానీ మూడో పక్షం జోక్యాన్ని అంగీకరించబోమని దశాబ్దాలుగా భారత్ చెబుతూనే ఉంది. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఈ వైఖరే కొనసాగుతోంది. తాజాగా మోదీ ప్రభుత్వం దీన్ని మరికాస్త సవరించింది. మూడో పక్షం జోక్యాన్ని ఒప్పుకోబోమని చెబుతూనే ముమ్మందు పాకిస్తాన్‌తో చర్చలంటూ జరిగితే ఆక్రమిత కశ్మీర్(పీఓకే) పైనా, ఉగ్రవాదుల అప్పగింత పైనా మాత్రమేనని స్పష్టం చేసింది. ట్రంప్‌తో సంభాషించినప్పుడు పెహల్‌గామ్ ఉగ్రదాడి, ఆ తర్వాత జరిగిన 'ఆపరేషన్ సిందూర్' మొదలుకొని అన్ని విషయాలూ మోదీ పూసగుచ్చినట్టు చెప్పారని, ఇక నుంచి ఉగ్రదాడిని పరోక్ష యుద్ధంగా పరిగణించదల్చుకోలే దని, దాన్ని యుద్ధంగానే చూస్తామన్నారని మన విదేశాంగ కార్యదర్శి మిస్రీ తెలియజేశారు. జిత్తులమారితనం దౌత్యం అనిపించుకోదు. స్పష్టంగా, పారదర్శకంగా, అరమరికలు లేకుండా వ్యవహరించినప్పుడే ఎంతటి సంక్లిష్ట సమస్యయినా దారికొస్తుంది. దౌత్యం విజయవంతమవుతుంది. బెదిరింపులకు దిగటం, బెదిరించానని గొప్పలుపోవటం దౌత్యమెలా అవుతుంది? తన వ్యాపారాన్ని విస్తరించుకోవటానికీ, ప్రత్యర్థులపై పైచేయి సాధించటానికీ పూర్వాశ్రమంలో నేర్చు కున్న కళలన్నీ ట్రంప్ వైట్‌హౌస్‌లో ప్రదర్శిస్తున్నట్టు కనబడుతోంది. దీన్ని వదిలించుకోనట్టయితే నవ్వులపాలవుతానన్న ఆలోచన ఆయనకు స్ఫురిస్తున్నట్టు లేదు. ఉగ్రవాదులకు పాక్ సైన్యం ఊత మిస్తున్న వైనం స్పష్టంగా కనబడుతున్నా ఆ దేశ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు బుధవారం విందుకు ఆహ్వానించారు. అది ఆయన ఇష్టం. కానీ అదే రోజు మోదీ అక్కడుండాలని కోరుకోవటం, వేరే దేశాల పర్యటన రద్దుచేసుకుని వాషింగ్టన్ రమ్మనటం హుందాతనం అనిపించుకుంటుందా? పర స్పరం కత్తులు దూసుకుంటున్న వైరిపక్షాలను ఒకేసారి పిలవటం తెలివితక్కువతనం అను కోవాలా? అతి తెలివి అనుకోవాలా? ఒకపక్క కశ్మీర్ సమస్యను అంతర్జాతీయం చేయటం సమ్మతం కాదని మన దేశం పదే పదే చెబుతున్నా ఈ మూర?త్వం దేనికి? రేపో మాపో ఇరాన్‌పై తాము దండెత్తితే రీఫ్యూయలింగ్ కోసం పాకిస్తాన్ అవసరపడుతుంది. అందుకోసం ఆ దేశాన్ని దువ్వుతూ మనల్ని ఉద్ధరించటానికి కంకణం కట్టుకున్నట్టు ఈ కపటనాటకం ఎందుకు? జీ7 శిఖరాగ్ర సదస్సు నుంచి హడావిడిగా నిష్క్రమించనట్టయితే, అక్కడ మోదీ ప్రసంగాన్ని నేరుగా విన్నట్టయితే ట్రంప్‌కు విషయం కాస్తయినా అర్థమయ్యేది. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమా ణాలు పాటిస్తున్న పాశ్చాత్య దేశాలను మోదీ నిశితంగా విమర్శించారు. సొంత కారణాలతో కొన్ని దేశాలపై ఆంక్షలు పెడుతూ, ఉగ్రవాదుల్ని ఉసిగొల్పే దేశాలను మాత్రం నెత్తిన పెట్టుకుంటున్నారని మోదీ చెప్పారు. అయినా ట్రంప్ ధోరణి మారలేదు. ఈ పరిస్థితుల్లో ఇరాన్‌తో సహా అన్ని అంతర్జాతీయ అంశాల్లోనూ స్వతంత్ర విధానం పాటించటమే మనకు శ్రేయస్కరం. ద్వంద్వ నీతిని అనుసరించేవారికి తమ స్థానం ఏమిటో చెప్పనట్టయితే మనమే నష్టపోతాం.

# కెనడా జి7 సాధించిందేమిటి?




ప్రపంచ మార్కెట్లను పంచుకొనేందుకు ఏర్పడిన గుంటనక్కల కూటమే జి-7 అంటే కొంత అతిశయోక్తి అనిపించవచ్చుగానీ అది నిజం. దానిలో ఉన్న అమెరికా, జర్మనీ, జపాన్, బ్రిటన్, కెనడా, ఇటలీ, ఫ్రాన్సు అన్నీ ధనిక దేశాలే. నయావలసవాదంలో భాగంగా పేద, వర్ధమాన దేశాల్లో తమ ఉత్పత్తులు, సేవలు, ఆయుధాలను అమ్ముకు నేందుకు అవసరమైన విధానాలను రూపొందించేందుకు, వాటిని ప్రపంచ సంస్థల ద్వారా అమలు చేయించేందుకు దశాబ్దాల తరబడి అవి చేయని యత్నాలు లేవు. సోవియట్ నుంచి విడిపోయిన తర్వాత రష్యా ఎక్కడ తమకు పోటీకి వస్తుందో అని ఆలోచించి, దాన్ని కూడా చేర్చుకొని ఎదురులేకుండా చూసుకోవాలని ప్రయత్నించి కొంతకాలం జి-8గా పనిచేశాయి. తర్వాత విబేధాలతో దాన్ని బయటకు నెట్టాయి. తాజాగా కెనడాలో జరిగిన ఆ కూటమి 51వ సమావేశాలు చివరికి ఒక ప్రకటన కూడా విడుదల చేయలేకపోయాయంటే అది ఒక విఫల సభ అని వేరే చెప్పనవసరం లేదు. ఇంతకంటే నాకు వేరే ముఖ్యమైన పనులున్నా యంటూ ట్రంప్ సమావేశాల మధ్యలోనే స్వదేశం వెళ్లాడంటేనే దాని తీరుతెన్నులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఇతర దేశాలతో పాటు ఈ కూటమి సభ్య రాజ్యాల మీద కూడా ప్రతికూల పన్నుల యుద్ధం ప్రకటించిన ట్రంప్ ఏ ముఖం పెట్టుకుని ఆయాదేశాల నేతలతో మనసు విప్పి మాట్లాడగలడు? పెళ్లికొడుకు లేక , పెళ్లికూతురు లేక, తర్వాత పెళ్లేముంటుంది. వంటకాలు వృథా గాకుండా విందు భోజనాలు చేసి రావటం తప్ప వేరే పనేముంటుంది. అదే కెనడాలో జరిగింది. రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు మద్దతివ్వటంలో ఈ కూటమి దేశాలన్నీ గతంలో ఒకేమాట మీద ఉన్నాయి. ఇప్పుడు దాని మీద తీర్మానం చేయకూడదు, కొత్త ఆంక్షల గురించి మాట్లాడకూడదు, రష్యాను గట్టిగా ఏమీ అనకూడదని తెగేసి చెప్పిన ట్రంప్ వాషింగ్టన్ వెళ్లిపోయాక ఆరు దేశాల నేతలూ తలలు పట్టుకుని మాట్లాడుకోవటం తప్ప చేసిందేమీ లేదు. అమెరికా వైఖరితో కనీసం ప్రతిపాదిత తీర్మాన పత్రాలను కూడా పంపిణీ చేయకుండా చెత్తబుట్టలో పడవేశారు. క్రిమియాను విలీనం చేసుకున్న తర్వాత కూటమి నుంచి రష్యాను బహిష్కరించకుండా ఉండిఉంటే అసలు ఉక్రెయిన్ పోరు జరిగేదే కాదని ట్రంప్ అన్నాడు. ఏదో జరుగుతుందని వస్తే కనీసం ప్రకటన కూడా లేకపోయిన తర్వాత తాను మాత్రం ఉండి పొడిచేదేముందని ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీ కూడా చివరి వరకూ ఉండకుండా జారుకున్నాడు. తీర్మానం చేయకపోయినా మేమంతా మీవెంటే ఉంటామని మిగతా దేశాల నేతలు చెప్పి ఓదార్చారట. ఉక్రెయిన్ మీద మాట్లాడలేదు గానీ మధ్య ప్రాచ్యానికి ముప్పు వచ్చిందనే పేరుతో ఇరాన్ మీద ఇజ్రాయిల్ జరిపిన దాడిని పూర్తిగా సమావేశం సమర్థించింది. ఇరాన్ అణ్వాయుధాలను కలిగి ఉండకూడదని ప్రకటించింది. ఈ సమావేశంలో ఇంక పర్యావరణ, ఉపాధి, కృత్రిమ మేధ, విలువైన ఖనిజాల వంటి వాటి గురించి ఎన్ని మాట్లాడుకున్నా గాలిని కోసినట్టే. అలాంటి సమావేశానికి మిగతావారితో పాటు ఆహ్వానం రాకపోతే గిలగిల్లాడిపోయిన మన ప్రధాని నరేంద్రమోడీకి చివరిక్షణంలో పిలుపు రాగానే పదకొండువేల కిలోమీటర్లు ప్రయాణించి ఒక తోడుపెళ్లికొడుకులా కూర్చొని బులబాటం తీర్చుకున్నారు. ఏమి సాధించారయ్యా అంటే కెనడాతో దెబ్బతిన్న సంబంధాలను తిరిగి నెలకొల్పు కున్నారు.ఆ మాత్రం దానికి ఆయాసపడి అంతదూరం వెళ్లటం అవసరమా? హరదీప్ సింగ్ నిజ్జర్ అనే ఖలీస్తానీవాది హత్యలో భారత్ హస్తం ఉందన్న కెనడా ఆరోపణలో గానీ, ఖలీస్తానీ తీవ్రవాదులకు ఆశ్రయంలో గానీ ఎలాంటి మార్పు లేదు. అలాంటపుడు 2023లో కెనడాతో ఎందుకు సంబంధాలు తెంచుకున్నట్టు? ఇప్పుడు ఏమి సాధించి తిరిగి నెలకొల్పు కున్నట్టు? నిజ్జర్ హత్య కారణంగానే జి7 సమావేశాలకు అందరితో పాటు ఆహ్వానించకుండా చివరిలో రమ్మని పిలిచి అవమానించిన తీరు వ్యక్తిగా నరేంద్రమోడీకంటే దేశ ప్రధానికి జరిగినదిగా భావించాలి. పోనీ ఇంతా చేస్తే అక్కడ పహల్గాం దాడికి కారణమైన పాకిస్తాన్‌ను ఖండించే తీర్మానం ఏమైనా చేయించారా అంటే అదీ లేదు. మన పార్లమెంటరీ బృందాలు వెళ్లిన చోటల్లా పాక్ దురాగతాలను ఆయాదేశాలకు వివరించాయి. ఉగ్రవాదం పట్ల ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తున్నట్లు చెప్పారు. ఆ మాత్రం దానికి ఇన్ని రోజుల తర్వాత అక్కడికి వెళ్లి చెప్పాలా! ప్రతి పైసాకు జవాబుదారినని చెప్పుకున్న నరేంద్రమోడీ కోట్ల రూపాయల జనం సొమ్ముతో ఇలాంటి సమావేశాలకు వెళ్లటం అవసరమా?

# బనకచర్ల చిచ్చు చల్లారేదెలా



రాయలసీమ ప్రాంతానికి సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాస్పద అంశంగా మారింది. రాష్ట్రవిభజన తర్వాత గోదావరి -కృష్ణా జలాల వినియోగంపై తెలుగు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న ఉద్వేగపూరిత పోరాటానికి బనకచర్ల ప్రాజెక్టు తాజా ఉదాహరణగా మారింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి -బనకచర్ల లింక్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రస్తుతం తీవ్ర వివాదానికి దారితీసింది. ఒకవైపు ఇది రాయలసీమ సాగునీటి అవసరాల తీర్చడానికని ఎపి వాదిస్తుండగా, మరోవైపు అనుమతులు లేకుండానే ప్రాజెక్టును ప్రారంభించడంపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై పోలవరం, పత్యారేడు, గాలేరు నగరి, వేలు గోడు వంటి ప్రాజెక్టుల విషయంలో అనుమతులలేమిపై నిరసన వ్యక్తం చేస్తోంది. ఇక బనకచర్ల లిఫ్ట్ కూడా అదే కోవలోనిదే. గోదావరి నుంచి సముద్రంలోకిపోతున్న నీటిని ఎత్తిపోసి నంద్యాల జిల్లా బనకచర్ల వరకు తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ లింక్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇది పూర్తిగా ఎత్తిపోతల పథకంగా రూపొందించబడింది. గోదావరి నుంచి నీటిని తీసుకొని కృష్ణా నదీ పరీవాహక ప్రాంతమైన రాయలసీమకు తరలించాలన్నదే దీని లక్ష్యం. బనకచర్ల లిఫ్ట్ ప్రాజెక్టు, కృష్ణా నదిపై ఉన్న సంజీవయ్య సాగర్ (వెలిగొండ జలాశయం) వద్ద నుండి నీటిని ఎత్తిపోసి ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు సాగునీటిగా వినియోగించాలనే ఉద్దేశంతో రూపొందించబడింది. ఇది ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి నీటి అవసరాలను తీర్చడానికే లక్ష్యంగా ఉంది. ప్రాజెక్టు ద్వారా నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాల్లో కొత్తగా 7.4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు, ఇప్పటికే సాగులోఉన్న 22.6 లక్షల ఎకరాలకు స్థిరీకరణ చేయనున్నారు. పథకాన్ని పురోగతిలో పెట్టేందుకు 9,600 కోట్ల రూపాయల టెండర్లు మే 2024లోనే విడుదల చేయడమే కాకుండా, పనులు ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. అయితే ఈ ప్రాజెక్టుపై నైతిక, న్యాయ, పారిశ్రామిక, పర్యావరణపరంగా అనుమతుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖనుంచి టెక్నికల్ క్లియరెన్స్, కేంద్ర పర్యావరణశాఖనుంచి పర్యావరణ అనుమతులు, కేంద్ర జలకమిషన్ (సిడబ్లుసి), గోదావరి నది నిర్వహణ మండలి (జిఆర్‌ఎంబి), రెండు రాష్ట్రాల సమన్వయ సంస్థ అయిన ఏపెక్స్ కౌన్సిల్‌నుండి ఎలాంటి అంగీకారం లేకుండానే ఎపి ప్రాజెక్టును చేపట్టింది. ఇది ఏకపక్షచర్యగా భావిస్తూ తెలంగాణ రాష్ట్రం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రధానంగా నాలుగు విషయాల్లో అభ్యంతరాలు తెలియజేసింది. మొదటిది ఇది చట్టఉల్లంఘన. 2014లో అమలులోకి వచ్చిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య నీటి వినియోగానికి సంబంధించి ఏవైనా ప్రాజెక్టులు ప్రారంభించడానికి కేంద్ర అనుమతులతోపాటు ఎపెక్స్ కౌన్సిల్ అంగీకారం తప్పనిసరి. రెండవది ఈ లింక్ ప్రాజెక్టు వల్ల గోదావరిలో ప్రవాహం తగ్గి తెలంగాణలోని ములుగు, భూపాలపల్లి, మానుగూరు ప్రాంతాలలో బాక్‌వాటర్ ప్రభావంతో వరద ముప్పు పెరిగే అవకాశం ఉంది. మూడవది - కృష్ణా జలాలపై ఇప్పటికే అన్యాయం జరుగుతుంటే, మరింత నీటిని డైవర్ట్ చేయడం అన్యాయమని తెలంగాణ అభిప్రాయం. నాలుగవది కేంద్రం నిష్పక్షపాతంగా వ్యవహరించకపోవడంవల్లే ఎపికి కొంత ధైర్యం వచ్చినట్టు తెలంగాణ నేతలు ఆరోపిస్తున్నారు. తెలంగాణ నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై స్పష్టమైన వైఖరి ప్రకటించారు. ఇది తెలంగాణ రైతుల హక్కులపై దాడిగా పేర్కొంటూ కేంద్రాన్ని పలుమార్లు అప్రమత్తం చేశారు. ఇప్పటికే కేంద్ర జలవనరుల మంత్రికి, గోదావరి నది నిర్వహణ మండలికి, జలశక్తి మంత్రిత్వశాఖకు లేఖలు పంపారు. గోదావరిలో ఏటా సుమారు 3,000 టిఎంసిల నీరు సముద్రంలో కలుస్తుంది. ఎపి ప్రతిపాదించిన ప్రాజెక్టు ద్వారా దాదాపు 200 టిఎంసిలు మాత్రమే ఎత్తిపోసి రాయలసీమకు తరలించాలన్నదే ప్రధాన ఉద్దేశం. దీనిని 'పోయే నీటిని వినియోగించు కుంటున్నాం' అనే పేరుతో సమర్థించుకుంటున్నారు. కానీ ఇందులోను ఓ వ్యాజ్యం ఉంది. 1980లో ఏర్పడిన గోదావరి జలాల తత్వ విచారణ కమిటీ (జిడబ్లుడిటి) తీర్పుల ప్రకారం, ఏ ఒక్క రాష్ట్రం కూడా ఇతర రాష్ట్ర అంగీకారం లేకుండా గోదావరి నీటిని వేరే బేసిన్‌కు తరలించలేదు. ఇది న్యాయపరంగా మాత్రమే కాదు, సాంకేతికంగా, పర్యావరణపరంగా కూడా తీవ్ర పరిణామాలను కలిగించే అంశం. ఎత్తిపోతల ద్వారా 250 మీటర్ల ఎత్తువరకు నీటిని తరలించాలి. ఇందుకోసం విద్యుత్ వినియోగం, పారిశ్రామిక నిర్మాణం, బాక్‌వాటర్ ప్రభావం వంటి అంశాలు వివరంగా పరిశీలించాల్సి ఉంటుంది. కానీ ఇప్పటి వరకు Detailed Project Report (DPR), Environmental Impact Assessment (EIA) వంటి కీలక నివేదికలు అందుబాటులో లేవు. ఇక కేంద్రం పాత్ర విషయానికి వస్తే, అది ఇప్పటికీ స్పష్టత ఇవ్వకుండా రెండు రాష్ట్రాలకు మధ్య వివాదాన్ని పెంపొందించేలా వ్యవహరిస్తోంది. రెండు రాష్ట్రాలు ఒకే నదిని పంచుకుంటున్నప్పుడు కేంద్రం నిష్పక్షపాత ధోరణితో మెలగాల్సిన, వ్యవహరించాల్సిన అవసరం ఉంది. కానీ ప్రస్తుతం కనిపిస్తున్న పరిణామాలు రాజకీయ పక్షపాతం, ప్రాంతీయ ఒత్తిళ్లకు లోనవుతున్నట్టు అనిపిస్తోంది. సంపూర్ణంగా చూస్తే బనకచర్ల ప్రాజెక్టు అవసరం కలిగిన ప్రాంతానికి నీరు అందించాలన్న మంచి ఉద్దేశంతో ప్రారంభమైనా, పారదర్శకత, చట్టపరమైన ప్రక్రియలు, పర్యావరణ ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఈ ప్రాజెక్టు వ్యతిరేకతకు గురవుతోంది. ఒక రాష్ట్రం నీటి ప్రాజెక్టును కొత్తగా ప్రారంభించడమంటే అది పరస్పర అపనమ్మకానికి, నదీ జలాల పంచాయితీకి, అవకాశం లేకుండా ఉండాలి. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు తమతమ ఆవశ్యకతలు సమర్పించుకుని, కేంద్ర ప్రభుత్వం పారదర్శక విచారణతో తేల్చాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం నీటిప్రాజెక్టు అనేగాక, నీటి రాజకీయం, న్యాయం, సహకార పద్ధతుల పరీక్షగా భావించాలి. బనకచర్ల లిఫ్ట్ ప్రాజెక్టు దక్షిణ ఆంధ్రప్రదేశ్‌కు సాగునీటి శాపమా, లేక తెలంగాణకు నదీ హక్కుల అపహరణ అనే ప్రశ్న ఇప్పటికీ తేలలేదని చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు అమలు చేయకుంటే రెండు రాష్ట్రాలకు మధ్య సంఘర్షణ కొనసాగే అవకాశం ఉంది. జలాలపై సమన్వయ, పారదర్శకత, న్యాయబద్ధమైన వాటా నిర్ణయాలు కేంద్రం ద్వారా తీసుకోవడం అత్యవసరం. రాష్ట్రాలు పరస్పరం నమ్మకం కలిగి పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

## ఆయన నల్లికుట్ల మనిషి..

### నా మంత్రి పదవి పోతుందని తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు..



**హైదరాబాద్, :** ఉమ్మడి వరంగల్‌లోని కాంగ్రెస్ కీలక నేతలపై మంత్రి కొండా సురేఖ హాట్ కామెంట్స్ చేసింది. ఈరోజు మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ లో చేస్తూ.. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నల్లికుట్ల మనిషి అని ఆరోపించింది. నేను మంత్రిగా ఉంటే నా ముందు కూర్చోవడానికి నామోషీగా ఫీల్ అవుతున్నాడని పేర్కొనింది. అందుకే నా మంత్రి పదవి పోతుందంటూ తప్పుడు ప్రచారం చేపిస్తున్నాడు అని తెలిపింది. ముఖ్యమంత్రి దగ్గరకు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దగ్గరకు వెళ్లి నా మీద ఉన్నది లేనిది చెబుతున్నాడు అని చెప్పుకొచ్చింది. తెలుగు దేశం పార్టీలో నడిపించుకున్నట్లు.. ఇక్కడ కూడా నడిపించాలని అనుకుంటున్నాడు అని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించింది. అయితే, నా అదృష్టం ఉంది నేను మంత్రి అయ్యాను.. ఆయనకు అదృష్టం ఉన్నప్పుడు ఆయన కూడా మంత్రి అయ్యాడని కొండా సురేఖ తెలిపింది. నన్ను దిగిపోవాలని అనుకుంటే ఎలా అని ప్రశ్నించింది. నా కూతురికి అదృష్టం లేదు ఎమ్మెల్యే కాలేదు.. కడియం కూతురికి అదృష్టం ఉంది ఎంపీ అయ్యింది.. నేను ఆమె ఎంపీ పదవి తీయాలని అంటున్నానా అని అడిగింది. అలాగే, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై ఆమె తీవ్రంగా మండిపడింది. భద్రకాళీ టెంపుల్ ఎవరి సొత్తు కాదు.. కొందరు తమ సొత్తు అన్నట్లు ఫీల్ అవుతున్నారు.. నాయిని రాజేందర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడడం సరికాదు.. ఆయన అభివృద్ధిని అడ్డుకుంటున్నారు.. ఆగమశాస్త్రం ప్రకారమే భద్రకాళి అమ్మవారికి బోనం సమర్పించాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించింది. అక్కడ యాటలు కోస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. అమ్మవారు శాఖాహారి అని అందరికీ తెలుసు.. అక్కడ ఏళ్లుగా పని చేస్తున్న పూజార్ల అభిప్రాయం తీసుకున్నాం.. బల్కంపేట దేవాలయం నుంచి బోనం తీసుకువెళ్లి భద్రకాళి అమ్మవారికి సమర్పిస్తామని మంత్రి కొండా సురేఖ వెల్లడించింది.

## మోడీని భోజనానికి పిలిచిన ట్రంప్.. తిరస్కరించిన ప్రధాని..



**న్యూఢిల్లీ,:** బీహార్ పర్యటన ముగించుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒడిశా చేరుకున్నారు. భువనేశ్వర్‌లో చేపట్టిన రోడ్ షోలో ప్రధాని పాల్గొన్నారు. మోడీని దగ్గర నుంచి చూసిన ప్రజలు ఉత్సాహంతో ఉప్పొంగి పోయారు. మోడీ కాన్వాయ్‌పై పూల వర్షం కురిపించారు. అనంతరం భువనేశ్వర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. ఒడిశా బీజేపీ ప్రభుత్వం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుందన్నారు. ఈ వార్షికోత్సవం కేవలం ప్రభుత్వ వార్షికోత్సవం కాదని.. ఇది సుపరిపాలన స్థాపన వార్షికోత్సవం.. దీన్ని ప్రజాసేవ, ప్రజా విశ్వాసానికి అంకితం చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఆసక్తికర అంశాన్ని పంచుకున్నారు. "రెండు రోజుల క్రితం నేను జీ7 శిఖరాగ్ర సమావేశానికి కెనడా వెళ్ళాను. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాకు ఫోన్ చేశారు. ఎలాగో మీరు కెనడాకు వచ్చారు. వాషింగ్టన్ మార్గంలో భారత్‌కు వెళ్లండి. మనం వాషింగ్టన్‌లో కలిసి భోజనం చేసి మాట్లాడుకుందాం. అని ట్రంప్ నన్ను భోజనానికి ఆహ్వానించారు. కానీ నేను ఆయన ఆహ్వానాన్ని తిరస్కరించాను. మీ ఆహ్వానానికి ధన్యవాదాలు.. నేను చైతన్య మహాప్రభు తిరిగిన ప్రదేశానికి (ఒడిశా) వెళ్లడం నాకు చాలా ముఖ్యం.. అని నేను ట్రంప్‌తో చెప్పాను. మహాప్రభువు పట్ల నాకున్న ప్రేమ, భక్తి నన్ను ఈ భూమికి తీసుకువచ్చాయి." అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఒడిశా దశాబ్దాలుగా అనేక సమస్యలను ఎదుర్కొంటోందని ప్రధాని మోడీ అన్నారు. పేదలు, రైతులు తమ పూర్తి హక్కులను పొందలేకపోయారని.. అవినీతి పాతుకు పోయిందన్నారు. ఒడిశాలో మౌలిక సదుపాయాలు దారుణమైన స్థితిలో ఉన్నాయని చెప్పారు. గత ఏడాది కాలంలో ఈ సవాళ్లను పరిష్కరించడానికి బీజేపీ ప్రభుత్వం పూర్తి శక్తితో పనిచేసిందని వెల్లడించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా ఒడిశాకు ప్రయోజనాలు చేకూరుతున్నాయని తెలిపారు. ఇప్పటికే ఇక్కడ వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు జరిగాయని గుర్తు చేశారు. తాను గుజరాత్‌లో పుట్టానని ప్రధాని మోడీ అన్నారు. "మీరు సూరత్‌లో రెండు అడుగులకు ఒక ఒడియా వ్యక్తి కనిపిస్తాడు. ఒడిశా నుంచి చాలా మంది అక్కడికి వచ్చి స్థిరపడ్డారు. వారికి అక్కడ ఉచిత చికిత్స కూడా లభిస్తుంది. గతంలో ఒడిశా రైతులు కిసాన్ సమ్మాన్ నిధి పూర్తి ప్రయోజనాన్ని పొందలేకపోయారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ప్రయోజనాలను పొందుతున్నారు. ఎన్నికల సమయంలో తల్లులు, సోదరీమణులు, రైతులు, యువతకు మేము ఇచ్చిన హామీలు వేగంగా అమలు చేస్తున్నాం." అని ప్రధాని వెల్లడించారు. నక్సలైట్లను తుదముట్టించేందుకు తీసుకుంటున్న చర్యలను మోడీ మరోసారి గుర్తు చేశారు.గిరిజన సమాజం త్వరలోనే వారి హింస నుంచి విముక్తి పొందుతుందని ప్రధాని అన్నారు. దేశంలో నక్సలిజం అంతమవుతుందని హామీ ఇచ్చారు. గిరిజనుల అభివృద్ధి కోసం దేశంలో మొదటిసారిగా రెండు పెద్ద జాతీయ పథకాలు రూపొందించినట్లు వెల్లడించారు. ఈ రెండు పథకాలకు లక్ష కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. దేశంలో తొలి గిరిజన మహిళా రాష్ట్రపతి, ఒడిశా కుమార్తె రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ పథకానికి మార్గనిర్దేశం చేశారని తెలిపారు.

## భారీ టూరిజం ప్రాజెక్టుగా పోలవరం.. సర్కార్ కసరత్తు



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది.. అయితే, ఇదే సమయంలో.. పోలవరాన్ని భారీ టూరిజం ప్రాజెక్టుగా తీర్చిదిద్దేందుకు కసరత్తు చేస్తోంది ఏపీ ప్రభుత్వం.. పోలవరం ప్రాజెక్ట్ దగ్గర 15 ఎకరాల్లో రిసార్ట్ ఏర్పాటుపై దృష్టి సారించారు అధికారులు.. 255 కోట్ల రూపాయలతో రిసార్ట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది.. వచ్చే ఏడాది నుంచి రిసార్ట్ పనులు ప్రారంభించే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉందని చెబుతున్నారు.. పోలవరం ప్రాజెక్ట్ ను ఆనుకుని ఉన్న కొండ పై భాగంలో ఈ రిసార్ట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి.. కాగా, ఓ వైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు శరవేగంగా జరిగేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.. ఇదే సమయంలో పర్యాటక ప్రగతికి బాటలు వేయాలని నిర్ణయించింది.. ఏప్రిల్‌లో సీఎం చంద్రబాబు నాయుడు.. పోలవరం ప్రాజెక్టు పర్యటన నేపథ్యంలో అధికారులకు టూరిజం అభివృద్ధిపై ఆదేశాలు జారీ చేశారు. ఆ తర్వాత అధికారులు కొండలను కూడా పరిశీలించారు.. మరోవైపు, పుష్కరాల నాటికి పోలవరంలో పర్యాటక వైభావాన్ని తీసుకొచ్చేందుకు ఏపీ సర్కార్ కసరత్తు చేస్తోంది.. ప్రాజెక్టు దగ్గర యూనిక్ వంతెన ఏర్పాటు చేయడంతోపాటు ప్రాజెక్టు దగ్గర ఉన్న నాలుగు కొండలపై సందర్శకుల విడిదికి అతిథి గృహాలు నిర్మించాలనే ప్లాన్ కూడా ఉందంటున్నారు.. ప్రాజెక్టు నుంచి పాపికొండలు, ధవళేశ్వరం వరకు పర్యాటకులను ఆకర్షించేలా అతిథి గృహాలు, బోటింగ్ ఏర్పాటు చేసేందుకు కూడా కసరత్తు జరుగుతోంది.

## పేదలు ఇంగ్లీష్ నేర్చుకోవడం బీజేపీ-ఆర్ఎస్ఎస్‌కి ఇష్టం లేదు..

విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఇంగ్లీష్ లో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని ఆయన ఉద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. పేద పిల్లలు ఇంగ్లీష్ నేర్చుకోవాలని బీజేపీ-ఆర్ఎస్ఎస్ కోరుకోవడం లేదని ఆరోపించారు. ఎందుకంటే.. వారు ఆంగ్లం నేర్చుకుంటే ప్రశ్నించే తత్వం పెరుగుతుందని అది బీజేపీ-ఆర్ఎస్ఎస్‌కి ఇష్టం లేదని విమర్శించారు. ఆంగ్ల భాష నేర్చుకోవడం సిగ్గుచేటు కాదని.. విద్యార్థుల సాధికారతకు అది చిహ్నమన్నారు. ప్రపంచంతో పోటీ పడే ప్రతి విద్యార్థికి ఆంగ్ల భాష అవసరం ఎంతో ఉందని.. మాతృ భాషతో పాటు ఆంగ్లం తప్పకుండా నేర్పాలని సూచించారు. "ఇంగ్లీష్ ఆనకట్ట కాదు. ఇది ఒక వంతెన. ఇంగ్లీష్ సిగ్గు చేటు కాదు. అది అధికారం. ఇంగ్లీష్ ఒక గొలుసు కాదు.. ఇది గొలుసులను విచ్ఛిన్నం చేసే సాధనం" అని రాహుల్ గాంధీ సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఎక్స్ పోస్టులో శీర్షిక పెట్టారు. అనంతరం పోస్టులో ఇలా రాసుకొచ్చారు.. "బీజేపీ- ఆర్ఎస్ఎస్ లు భారతదేశంలోని పేద పిల్లలు ఇంగ్లీష్ నేర్చుకోవాలని కోరుకోవడం లేదు. ఎందుకంటే పేదలు ఈ భాష నేర్చుకుంటే.. వారికి ప్రశ్నించడం అలవాటు అవుతుంది. పేదలు ముందుకు సాగడం, సమానంగా నిలవాలని వాళ్లు కోరుకోరు. నేటి ప్రపంచంలో మీ మాతృ భాష ఎంత ముఖ్యమో.. ఇంగ్లీష్ అంతే ముఖ్యం. ఎందుకంటే ఇది ఉపాధిని అందిస్తుంది. మీ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. భారతదేశంలోని ప్రతి భాషకూ ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉంటాయి. మనం వాటిని గౌరవించాలి. ప్రతి బిడ్డకు ఇంగ్లీష్ నేర్పించాలి. ఇది మీ పిల్లల్ని ప్రపంచంతో పోటీ పడేలా చేస్తుంది." అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# ఇరాన్‌లోని ఆ అణుకేంద్రంపైనే ఇజ్రాయెల్ గురి

### టార్గెట్ 'ఫోర్డో'
### ఉపరితలం నుంచి 90 మీటర్ల దిగువన అణు పరీక్షలు
### ధ్వంసం చేయాలంటే అమెరికా జీబీయూ-57 బాంబులే శరణ్యం
### అందుకే అమెరికాను యుద్ధంలోకి లాగుతున్న ఇజ్రాయెల్




ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం మొదలైన తర్వాత ఫోర్డో ఫ్యూయెల్ ఎన్‌రిచ్‌మెంట్ ప్లాంట్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇజ్రాయెల్ క్షిపణి దాడుల్లో ఇరాన్‌లోని నతాంజ్, ఇస్ఫహాన్ అణుశక్తి కేంద్రాలు చాలావరకు ధ్వంసమయ్యాయి. అక్కడ అణుబాంబులు తయారు చేసే పరిస్థితి లేకపోవచ్చని అంతర్జాతీయ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇక మిగిలిన అతిపెద్ద అణుకేంద్రం ఫోర్డో. అందుకే ఇజ్రాయెల్ సైన్యం దీనిపై గురిపెట్టింది. ఉపగ్రహ చిత్రాలను పరిశీలిస్తే ఫోర్డో అణుకేంద్రం గురించి స్పష్టంగా తెలిసిపోతోంది. కొండ చుట్టూ రహదారులు, సొరంగాల ప్రవేశ మార్గాలు, పక్కనే సహాయక భవనం, సెంట్రీఫ్యూజ్‌లు భద్రపర్చిన స్థలంగా భావిస్తున్న ప్రాంతం ఇందులో కనిపిస్తున్నాయి. పర్వతాల అంతర్భాగంలో అత్యంత దుర్భేద్యంగా నిర్మించిన ఫోర్డో న్యూక్లియర్ సైట్‌ను ధ్వంసం చేయాలంటే ఇప్పుడున్న ఏకైక మార్గం అమెరికానే.

### ఏమిటీ అణుకేంద్రం?

అణు బాంబు తయారీపై ఇరాన్ ఎప్పటినుంచో దృష్టి పెట్టింది. అమెరికా, ఇజ్రాయెల్ సహా పశ్చిమ దేశాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా లెక్కచేయకుండా ముందుకెళ్తోంది. బాహ్య ప్రపంచానికి తెలియకుండా రహస్యంగా ప్రయోగాలు కొనసాగిస్తోంది. ఇరాన్‌లో షియా ముస్లింల పవిత్ర నగరం ఖోమ్‌కు 20 మైళ్ల దూరంలోని ఫోర్డో అనే గ్రామం వద్ద కొండ కింద 80 నుంచి 90 మీటర్ల(262 నుంచి 295 అడుగుల) లోతున అణుకేంద్రం నిర్మించింది. దీని గురించి తొలిసారిగా 2009లో అందరికీ తెలిసింది. ఇరాన్ నుంచి కొన్ని కీలక డాక్యుమెంట్లను ఇజ్రాయెల్ నిఘా సంస్థలు చేజిక్కించుకోవడంతో ఫోర్డో గురించి కొంత సమాచారం బయటకు వచ్చింది. కానీ, 2002 నుంచే ఇక్కడ నిర్మాణాలు మొదలైనట్లు తెలిసింది.

### ఫోర్డోలో 2,700 సెంట్రీఫ్యూజ్‌లు

ఫోర్డో కేంద్రంలో అణుబాంబు తయారీకి అవసరమైన సెంట్రీఫ్యూజ్‌లు 2,700 ఉన్నట్లు ఐఏఈఏ ఇటీవల తెలియజేసింది. 3,000 సెంట్రీఫ్యూజ్‌లు ఏర్పాటు చేసే వెసులుబాటు ఫోర్డోలో ఉంది. ఇరాన్ అణు శాస్త్రవేత్తలు ఇక్కడ యురేనియంను 60 శాతం వరకు శుద్ధిచేశారు. దాన్ని 90 శాతంగా మార్చడానికి ఎక్కువ సమయం పట్టదు. ఇప్పుడున్న యురేనియంను 233 కిలోల వెపన్-గ్రేడ్ యురేనియంగా మూడు వారాల్లో మార్చొచ్చు. 9 అణు బాంబులు తయారు చేయడానికి ఈమాత్రం యురేనియం చాలు. అణ్వస్త్ర రహిత దేశమైన ఇరాన్ ఈ స్థాయిలో యురేనియం నిల్వ చేసుకోవడం ఆందోళనకరమని ఐఏఈఏ ఈ ఏడాది మే 31న పేర్కొంది. అణు బాంబు తయారీకి ఇరాన్ అత్యంత చేరువలోకి రావడమే ఇజ్రాయెల్ భయానికి అసలు కారణం. ఫోర్డో అణుకేంద్రాన్ని సర్వనాశనం చేస్తే తప్ప తమ భద్రతకు ఢోకా ఉండదని ఇజ్రాయెల్ చెబుతోంది. కానీ, అది ఇజ్రాయెల్ వల్ల సాధ్యమేనా?

### ప్రత్యామ్నాయ మార్గం ఇదే..

ఒకవేళ ఫోర్డోను పూర్తిగా నామరూపాల్లేకుండా చేయడం సాధ్యం కాకపోతే కనీసం నిర్వీర్యం చేయడానికి ఒక అవకాశం ఉంది. అది ఏమిటంటే.. అణుకేంద్రం లోపలికి దారితీసే సొరంగాల ఎంట్రన్స్‌లను ధ్వంసం చేయడం. అలాగే గాలి ప్రసరణ కోసం ఏర్పాటు చేసుకున్న వ్యవస్థను దెబ్బతీయొచ్చు. సొరంగాలు, విద్యుత్ సరఫరా వ్యవస్థను ధ్వంసం చేస్తే లోపల కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. అణుబాంబు ప్రయోగాలు హఠాత్తుగా ఆగిపోవచ్చు. దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరించుకోవాలంటే చాలా సమయమే పడుతుంది. ఇరాన్ అణుశక్తి ప్రయోగాల్లో ఫోర్డో న్యూక్లియర్ సెంటర్ అత్యంత కీలకంగా మారింది. ఇరాన్‌పై జరుగుతున్న యుద్ధంలోకి అమెరికాను సైతం ఎలాగైనా లాగడానికి ఇజ్రాయెల్ గట్టి ప్రయత్నాలే చేస్తోంది. దీని వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం ఫోర్డో అణుకేంద్రాన్ని ధ్వంసం చేయడమేనని తెలుస్తోంది.

### ఏకైక అస్త్రం జీబీయూ-57 పెనిట్రేటర్ బాంబు

ఉపరితలం నుంచి 90 మీటర్ల లోతులో రాతికొండల కింద ఉన్న అణుశక్తి కేంద్రాన్ని ధ్వంసం చేయాలంటే సాధారణ క్షిపణులు, డ్రోన్లు, బాంబులు సరిపోవు. దానికి శక్తివంతమైన బాంబు కావాలి. ఇది అమెరికా వద్ద మాత్రమే ఉంది. ఈ విషయాన్ని అమెరికాలోని ఇజ్రాయెల్ రాయబారి యెచీల్ లీటెర్ స్వయంగా చెప్పారు. సొంతంగా పనిపూర్తి చేసే సామర్థ్యం ఇజ్రాయెల్‌కు లేదు కాబట్టి అమెరికాపై ఆధారపడక తప్పదు. అమెరికా వద్ద జీబీయూ-57 ఆర్డినెన్స్ పెనిట్రేటర్ బాంబులు ఉన్నాయి. ఇవి భూమిలోకి దూసుకెళ్లి పేలుళ్లు సృష్టిస్తాయి. ఒక్కో బాంబు 60 మీటర్ల లోతు వరకు దూసుకెళ్లగలదు. అమెరికా వైమానిక దళానికి చెందిన బి%-%2 స్టెల్త్ బాంబర్ల ద్వారా జీబీయూ-57 బాంబులను ప్రయోగించాల్సి ఉంటుంది. ఫోర్డో న్యూక్లియర్ సెంటర్‌ను ధ్వంసం చేయాలంటే కేవలం ఒక్క బాంబు సరిపోదు. ఒకేచోట వెన్వెంటనే కనీసం రెండు బాంబులు ప్రయోగిస్తేనే ఆశించిన ఫలితం ఉంటుంది. మొదటి బాంబు 60 మీటర్ల వరకు వెళ్లి పేలుడు జరిగిన వెంటనే మరో బాంబును ప్రయోగించాలని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. రిపీటెడ్ స్ట్రైక్స్ తప్ప మరో మార్గం లేదని అమెరికా ఎయిర్‌ఫోర్స్ మాజీ కల్నల్ సెడ్రిక్ లైటన్ తెలిపారు.

# డూమ్స్‌డే ఎయిర్‌క్రాఫ్ట్ రెడీ!

### మేరీల్యాండ్‌కు చేరుకున్న 'ప్రళయకాల' విమానం
### రక్షణ కోసం ముందస్తుగా తెప్పించిన ట్రంప్ సర్కార్!




వాషింగ్టన్: అత్యంత అరుదైన సందర్భాల్లో వాడే శత్రు దుర్భేద్య ఈ-4బీ రకం విమానం హఠాత్తుగా అగ్రరాజ్య గగనతలంలో కనిపించి ఆశ్చర్యానికి గురిచేసింది. యుద్ధంలో ఇరాన్‌పై అమెరికా బాంబులేస్తే ప్రతిదాడిగా ఇరాన్ సైతం అమెరికాపై బాంబుల వర్షం కురిపించొచ్చు. అలాంటి సందర్భాల్లో భూమిపై ఎక్కడా దిగకుండా గాల్లో చక్కర్లు కొడుతూనే అమెరికా రక్షణ మంత్రిసహా కీలక ఉన్నతాధికారులు పాలన సాగించేందుకు ఈ విమానాన్ని వినియోగిస్తారు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలో అమెరికా జోక్యం చేసుకోబోతోందన్న వార్తల నడుమ ఈ అధునాతన లోహవిహంగం ప్రత్యక్షమవడం గమనార్హం. ఈ విమానాన్ని బోయింగ్ 747-200బీ మోడల్‌లో మార్పులు చేసి తయారు చేశారు. అమెరికాలో యుద్ధంవస్తే అంటే ప్రళయకాలంలో వాడే విమానంగా దీనికి డూమ్స్‌డే ఎయిర్‌క్రాఫ్ట్ అనే పేరుంది. దీనిని 'నైట్‌వాచ్', 'ఫ్లయింగ్ పెంటగాన్' అని మారు పేర్లు కూడా ఉన్నాయి. ఈ విమానం మంగళవారం లూసియానాలోని బోస్సియర్ వైమానిక స్థావరం నుంచి మేరీల్యాండ్‌లోని జాయింట్ బేస్ ఆండ్రూస్‌కు చేరుకుంది.

### ఎన్నెన్నో ప్రత్యేకతలు..

ఈ విమానం ఏకధాటిగా 7,000 మైళ్ల దూరం ప్రయాణించగలదు. సిబ్బంది సహా 112 మంది వరకు ప్రయాణించే సదుపాయం ఉంది. గతంలో ఈ విమానం అత్యధికంగా ఏకధాటిగా 35 గంటలపాటు ఎగిరింది. శత్రుదాడులను తట్టుకునేలా అంటే సైబర్ దాడులు, అణుబాంబుపేలుళ్ల ప్రకంపనలు, విద్యుదయస్కాంత ప్రభావాలకు లోనుకాకుండా దీనిని పటిష్టంగా నిర్మించారు. న్యూక్లియర్, థర్మల్ కవచాలు దీనికి తొడిగారు. గాల్లో ప్రయాణిస్తూనే ఇందులోని అధికారులు ప్రపంచం నలుమూలల ఉన్న స్వదేశీ, విదేశీ నేతలు, అధికారులకు ఆదేశాలు జారీచేయొచ్చు. దీనిలో ఏకంగా 67 ఉపగ్రహ డిష్ వ్యవస్థలు ఉన్నాయి.

### యుద్ధవిమానంగానూ..

అత్యవసర సందర్భాల్లో యుద్ధవిమానంగానూ మారిపోతుంది. వెంటబడే శత్రు విమానాలపై బాంబులను ప్రయోగించగలదు. మళ్లీ ల్యాండింగ్ చేయాల్సిన పనిలేకుండా గాల్లోనే ఇంధనాన్ని నింపుకోగలదు. ఈ మొత్తం విమానంలో ఉన్నతాధికారుల విశ్రాంతి కోసం 18 పడకలు ఉన్నాయి. కీలక నిర్ణయాలు తీసుకునేందుకు పెద్ద సమావేశ గది ఏర్పాటుచేశారు. ఈ విమానం మొత్తంగా మూడు అంతస్తుల్లో ఉంటుంది. 9/11 దాడుల తర్వాత ఈ సిరీస్ విమానంలో నాటి అధ్యక్షుడు జార్జ్ బుష్ పలుమార్లు ప్రయాణించారు. 1995లోనూ హరికేన్ ఓపెల్ ఘటన సమయంలో ఫెడరల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ఉన్నతాధికారులు ఇందులోంచే కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమెరికా వాయుసేనలో ఇలాంటివి నాలుగు విమానాలు ఉన్నాయి. యుద్ధ సన్నద్ధతను పరీక్షించేందుకే ఈ విమానాన్ని వాషింగ్టన్‌కు తీసుకొచ్చారని అంతర్జాతీయ మీడియా తెలిపింది.

# మ్యాట్రిక్స్‌తోనే డేటాలో 'కిక్'

### ప్రాబబులిటీలో పట్టు ఉంటేనే మనుగడ
### గురి లేకుంటే వీడియో అనలిటిక్స్ గోవిందా
### చాలామంది డేటా ఇంజనీర్లకు గణితంపై పట్టు నిల్
### ఇంజనీరింగ్‌లోనే నైపుణ్యం పెంచుకోవాలి
### నాస్కామ్ నివేదికలో కీలక విషయాలు వెల్లడి

ఐటీ సెక్టార్‌లో డేటాసైన్స్ తికమక పెడుతోంది. ఫ్రెషర్స్ ఆ స్పీడ్‌ను అందుకోలేకపోతున్నారు. ఏడాది గడచినా డేటా ఆనుపానులు బుర్రకెక్కడం లేదు. దీంతో కొత్తగా చేరినవారు బెంచ్ మీదే కాలక్షేపం చేయాల్సి వస్తోంది. ఈ పరిస్థితి ఐటీ ఫ్రెషర్స్‌లో ఆందోళన రేపుతోంది. ప్రాజెక్టు రాకుంటే ఉద్యోగం నిలబడటం కష్టమే. దేశవ్యాప్తంగా డేటాసైన్స్ చదువుతున్నవారు ఏటా 3.5 లక్షల మంది ఉన్నారు. వీరిలో 80 వేల మందికే డేటా అనలిస్టులుగా ఉద్యోగాలొస్తున్నాయి. వీళ్లలో సగటున 20 వేల మందికే నైపుణ్యం ఉంటోంది. మిగిలిన 60 వేల మంది బెంచ్ మీదే ఉంటున్నారని ఇటీవల నాస్కామ్ వెల్లడించింది. -సాక్షి, హైదరాబాద్

### కారణాలేంటి?

డేటాసైన్స్‌కు ఆయువు పట్టు గణితం. గణితంపై పట్టు సాధించాలంటే పాఠశాల స్థాయి నుంచే కష్టపడాలి. ఇంటర్‌లో లోతుగా అధ్యయనం చేయాలి. ముఖ్యంగా మ్యాట్రిక్స్‌పై పట్టు ఉండాలి. ప్రాబబులిటీస్‌ను ఏ రూపంలో ఉన్నా చేయగల సమర్థత ఉండాలి. కానీ ఇంటర్‌లోనే మ్యాట్రిక్స్, కాలిక్యులేషన్స్‌ను సాదాసీదాగా తీసుకుంటున్నారు. కాలేజీల్లో పరీక్ష కోసం మాత్రమే గణితం ప్రాక్టీస్ చేయిస్తున్నారు. సబ్జెక్టు లోతుల్లోకి వెళ్లడం లేదు. ఒకటి రెండు మెథడ్స్‌తో సరిపుచ్చుతున్నారు. ఇదే విద్యార్థులకు శాపంగా మారుతోంది. ఇంజనీరింగ్‌లో ఈ విధానం పనికిరాదని అధ్యాపకులు అంటున్నారు. డిజిటల్ ఎలక్ట్రానిక్స్, డేటా స్ట్రక్చర్, డిస్క్రియేట్ మేథమెటిక్స్, ఆల్గరిథమ్ డిజైన్ అండ్ అనాలిసిస్ వంటి చాప్టర్స్‌లో రాణించాలంటే ఇంటర్ పునాది గట్టిగా ఉండాలి. మ్యాట్రిక్స్‌పై పూర్తి అవగాహన ఉండాలి. బిగ్ డేటా అనాలిసిస్‌లో డిజిటల్ డిజైనింగ్‌లో డేటా విశ్లేషణ క్షణాల్లో శరవేగంగా మారుతుంది. ఐటీ సెక్టార్‌లో డేటా స్పీడ్ మరింత వేగంగా ఉంటుంది. దీన్ని విశ్లేషించే వేగం ఇంజనీరింగ్ ఫ్రెషర్స్‌కు ఉండటం లేదని ఐటీ పరిశ్రమ అంటోంది.



### గురి పెట్టకుంటే గోవిందా..

ప్రపంచవ్యాప్తంగా డేటా అనలిస్టులకు డిమాండ్ పెరుగుతోంది. అమెరికా ఇప్పటికే 5,381 బిగ్ డేటా కేంద్రాలు ఏర్పాటు చేసింది. మనదేశంలో 870 కేంద్రాలు ఉన్నాయి. మరో మూడేళ్లలో ఇవి 1,800కు చేరబోతున్నాయి. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై కార్పొరేట్ కంపెనీలు రూ.వేల కోట్లు ఖర్చు పెడుతున్నాయి. మన దేశంలో ఈ ఏడాది చివరి నాటికి 15 లక్షల మంది డేటా అనలిస్టుల అవసరం ఉందని ఐటీ కంపెనీలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఉన్నది 4.5 లక్షల మందే. దీన్ని దృష్టిలో పెట్టుకుని డేటాసైన్స్‌లో నాణ్యత పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు అంటున్నారు. డేటా వేగాన్ని పెంచేలా మైండ్‌సెట్‌ను కేంద్రీకరించే తీరును టెన్త్ నుంచే తీసుకురావాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా ప్రాబబులిటీస్, మ్యాట్రిక్స్ విభాగాలపై ప్రత్యేక దృష్టి పెంచాలని సూచిస్తున్నారు. ఇంజనీరింగ్ డేటా సైన్స్ చేసే విద్యార్థులు కూడా డేటా నిపుణుల వద్ద ప్రత్యేక తర్ఫీదు తీసుకోవాలని, ఆన్‌లైన్ కోర్సుల ద్వారా నైపుణ్యం పెంచుకోవాలని చెబుతున్నారు.

### గణితమే కీలకం

డేటాసైన్స్‌కు కీలకం మేథమెటిక్స్. ముఖ్యంగా మ్యాట్రిక్స్‌పై పట్టు ఉంటేనే డేటా అనాలిసిస్‌లో రాణిస్తారు. ఇంటర్‌లోనే మేథ్స్‌పై సమర్థత ఎంత అనేది బేరీజు వేసుకోవాలి. ప్రాబబులిటీ, మ్యాట్రిక్స్‌పై ఆసక్తి ఉంటేనే డేటాసైన్స్ వైపు వెళ్లడం మంచిది.

### స్పీడ్ లేకుంటే కష్టమే

డేటాసైన్స్‌పై శరవేగంగా పనిచేసే సమర్థత ఉండాలి. కొన్నిసార్లు అర్థం చేసుకోవడం కష్టమే. కాలిక్యులేషన్ వేగంగా ఉంటే తప్ప కంప్యూటర్ పరుగును అందుకోలేం. ఇంజనీరింగ్ స్థాయిలోనే డేటాసైన్స్‌లో మెళకువలు నేర్చుకోవడమే కాదు, వాటిని ప్రాక్టీస్ కూడా చేయాలి.